
మనం
నిజామాబాద్
కామారెడ్డి - ఆదిలాబాద్ - నిర్మల్
సోమవారం | 1 జనవరి | 2018 | పేజీలు : 16



- జిల్లాలో ఘనంగా న్యూ ఇయర్ 2018 వేడుకలు
- విద్యుత్ కాంతులతో జిగేల్‌మన్న జిల్లాలు
- వాడవాడలా యువత కేరింతలు, టాపాసుల మోత
- కళకలలాడిన దుకాణ సముదాయాలు
- మందుబాబులతో కిటకిటలాడిన
- మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు
- అర్థరాత్రి పోద్దుపేయే వరకు రస్తాల్లో వాహనాల రద్దీ

గడిచిన కాలమానికి (2017) వీడ్కోలు పలుకుతూ.. నూతన ఆంగ్ల సంవత్సరానికి ఉమ్మడి జిల్లాల వాసులు ఘనంగా స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నలు, పెద్దలు ఇలా ప్రతి ఒక్కరు ఆదివారం అర్ధరాత్రి పొద్దుపేయే (సోమవారం తెల్లవారు ఝూము) వరకు ఉత్తేజపరమైన వాతావరణంలో గడిపారు. ఇల్లు, వీధులు, రహదారులు, వ్యాపార దుకాణ సముదాయాలు, మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, రిస్టార్టులు ఇలా ఎక్కడ చూసిన పండుగ వాతావరణం చోటు చేసుకొంది. ఎవరికి వారే సరికొత్త విధానంతో కొత్త ఏడాదికి వెల్కమ్ చెబుతూ సంబురాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. శుభాకాంక్షలు చెప్పకుంటూ అలైబలై చేసుకన్నారు. రోడ్లపై రైరై అంటూ బైక్‌లపై షికార్లు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. హుషారెక్కించే పాటలతో స్టెప్పులేస్తూ.. జోష్ నింపారు.

ఉత్తమ రైతుకు పురస్కారం



ఉత్తమ రైతు అవార్డును పోందిన శివయ్య

బోధన్ రూరల్, మనంన్యూస్

బోధన్ మండలంలోని హున్సగ్రామానికి చెందిన శివయ్య అనే రైతు ఎ.జి.బి.ఎస్.సి అయను హైదరాబాద్‌లోని వ్యవసాయ యూనివర్ సిటిలో ఆదివారం రోజున తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం వారి ఆద్వర్యంలో గౌర్వనియఌలైన మార్కెటింగ్ శాఖ మంత్రి హరిష్‌రావు, వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చెతుల మిదుగా ఉత్తమ రైతు పురష్కరం అందుకున్నా రు. అనంతరం బోధన్ వ్యవసాయశాఖ అధికారులు హున్స రైతుకు అభినందనలు తెలిపారు.



బెలూన్‌ఫ్లైట్స్‌తో

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీపీ కార్తికేయ

నిజామాబాద్ క్రై, మనంన్యూస్ : భారతదేశంలోగల ఇండియన్ స్పెన్స్ రిసార్స్ అర్గనైజేషన్, వారి ఆద్వర్యంలో గాలిలో తేలే బెలూన్ ఫ్లైట్స్ (ఫ్యారమాట్స్) వాడకం గూర్చి దక్షిణ భారత దేశంలో హైదరాబా యందు ప్రారంబించడానిక అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి.పి కార్తీకేయ తెలిపారు. ఇందులో బాగంగా నవంబర్ 16, 2017 నుండి తేది ఎప్రిల్ 30,2018 వరకు హై డ్రొజన్ గ్యాస్‌తో నింపిన 10 బెలూన్ ఫ్లైట్స్ (ఫ్యారషూట్స్) ఉదయం 6:30 లేదా రాత్రి 8:00 గంటల సమయంలో ప్రారంభించడం జరుగుతుంది. ఈ బెలూన్ ఫ్లైట్స్ (ప్యారషూట్స్) హైదరాబాద్‌లో ప్రారంబించిన తరువత గాలిలో 30 నుండి 42 కి,మీ ఎత్తు వరకు, 200 నుండి 350 కి,మి దూరం వరకు రావడం జరుగుతుంది. 20 నుండి 40 మీటర్ల పొడవుతో తాడ్లు ఉంటాయి, ఇవి భూమి మీదకు దిగే ముందు నెమ్మదిగా దిగుతాయి. కావున నిజామాబాలో కూడా రావచ్చు కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చుట్ట ప్రక్కల ఎక్కడ భూమి మీద దిగిన వాటి వద్దకు ఎవ్వరు వెళ్లవద్దు, ఎవ్వరు తాకవద్ద (ముట్టకూడదు) ఫ్యారషూట్స్‌కు సంబందించిన పరికరాలు చాలా సున్నితమైనవి మరియు చాలా విలువ ఎక్కువ గలవి, బెలూన్ ఫ్లైట్స్ (ఫ్యారషూట్స్) దిగిన వాటి సమాచారం మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు లేదా పోస్టాఫీసు లేదా జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయాలని అయన

మిగతా 2లో..



జాతీయ స్థాయి టోర్నీకి విద్యార్థిని ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న ఎంపీ, కలెక్టర్

నవిపేట్, డిసెంబర్ 31, మనం న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గీతాంజలి జాతీయ స్థాయి సెపక్ తక్ర టోర్నీకి ఎంపికైనట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎంపీ కవిత, కలెక్టర్ రవీంధర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఒడ్డెన్నలను గీతాంజలి, నవీన్ కుమార్‌లు కలిశారు. జాతీయ టోర్నీకి ఎన్నికైన విద్యార్థిని వారు అభినందించారు. అదే విధంగా జనవరి మొదటి వారంలో ఢిల్లీలో నిర్వహించే పోటీల్లో విద్యార్థిని గీతాంజలి పాల్గొనన్నుట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయి టోర్నీకి తమ కళాశాల నుండి విద్యార్థిని గీతాంజలి ఎంపిక పట్ల కళాశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

బెలూన్‌ఫ్లైట్స్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. నేడు డయల్ యువర్ సి.పి మంగళవారం వినియోగించుకోవాలి...

డయల్ యువర్ సి.పి కార్యక్రమం సోమవారం రోజున వాయిద వేయనున్నట్లు సి.పి కార్తికేయ తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ సోమవారం నూతన సంవత్సరం సండర్భంగా ఇటి కార్యక్రమాని మంగళవారం రోజున నిర్వహిస్తున్నామని ఎవరైన ఎటువంటి సమస్యలు ఉన్న ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు 08462-228433 ఫోన్ ద్వారా మీ సమస్యలు తెలపగరని అయన తెలిపారు.

భవన నిర్మాణ పనులు పరిశీలించిన డీఐజీ



మాట్లాడుతున్న డీఐజీ మహేంధర్ రెడ్డి

కామారెడి ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్ : కామారెడ్డి జిల్లాలోని నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాన పనులను ఆదివారం డిజిపి మహేంధర్ రెడ్డి నిర్మాణ పనులు పరిశీలించి పనులు చురుకుగా కొనసాగించాలని, దీని వల్ల ఇబ్బందులు లేకుండా ఉంటాయని డిజిపి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో క్రైం రేటు రికార్డులను డిఐజి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డిజిపి వెంట జిల్లా కలెక్టర డాక్టర ఎన్.సత్యనారాయణ, ఐజి స్టిఫెన్ రవీంధర్, ఎస్పీ శ్వేతా రెడ్డి ఉన్నారు.

అయ్యప్పస్వామి దర్శనానికి తరలివెల్లిన అయ్యాప భక్తులు



బోధన్ టౌన్, మనంన్యూస్ : గత 40 రోజులుగా భక్తి శ్రద్దలతో ఎకగ్రతతో అయ్యప్పస్వామిని పూజించి ఈ రోజు బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రాతంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో సాముహిక ఇరుముడులు దరించి ఆయ్యప్ప భక్తులు కేరళలోని సభరిమలై అయ్యప్పస్వామిని దర్శించుకోనుటకు బయలు దేరి వెల్లినారు.

ప్రజా సేవకే జీవితం అంకితం

- విద్యార్థులకు ఉచితంగా క్రమశిక్షణ పాఠాలు

- పదవి విరమణ కార్యక్రమంలో హన్మంత్ రావు



హన్మంత్‌రావును సన్మానిస్తున్న వేద పండితులు



హాజరైన వేద పండితులు

నిజామాబాద్ టౌన్, డిసెంబర్ 31, మనం న్యూస్ః నిజామాబాద్ పట్టణ వాసి సద్ బ్రాహ్మణుడు హన్మంత్ రావు 38 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా సర్వీస్ పూర్తి చేసి శనివారం పదవి విరమణ గావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతారాంనగర్ కాలనీ (కుస్తపూర్) రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఎకాదశి రుద్రాభిషేకం, పుష్యమాసం సందర్భంగా ఆదివారం శ్రేష్టమని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వేద బ్రాహ్మణులు మంత్రోచ్చరణలతో అత్యంత వైభవంగా శాంతి కోసం ప్రజలు సుఖ సంతోషాలతో నూతన సంవత్సరంలో తులతుగాలని, సర్వేజన సుఖినోభవంతు కోసం పూజలు, అభిషేకాలు నిర్వహించామని హన్మంత్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ బ్రాహ్మణ సేవ సంఘం సభ్యులు, తెలంగాణ బ్రాహ్మణ సేవ సంఘం సభ్యులు, పుర ప్రముఖులు, వేద బ్రాహ్మణులు వేద ఆశిస్సులతో హన్మంత్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రఘువీర్ భూపాల్, తదితరులు పాల్గొని సేవలు కొనియాడారు. హన్మంత్‌రావు ప్రసంగంలో శేష జీవితం ప్రజలకు అందుబాటులో ఉండి అధ్యాత్మికంగా పర్సనాల్టి డెవలప్‌మెంట్, సామాజిక అభివృద్ధి, ఉత్ప్రేరక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు.

ముదిరాజ్ కుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ముదిరాజ్ కుల సంఘం బోధన్ డివిజన్ అధ్యక్షుడు

ఎడపల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్ః ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో సోమవారం ముదిరాజ్ కుల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ కుల సంఘం బోధన్ డివిజన్ అధ్యక్షుడు ఆత్మెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేదిన ఉదయం 11 గంటలకు సభ కార్యక్రమం ప్రారంభమవుతుందని, అంతకు ముందు బైక్ ర్యాలీ ఉంటుందని ఆయన అన్నారు. వెనుకబడిన ముదిరాజ్ కులస్తులను ఆర్థికంగా, సామాజికపరంగా ముందుకు తీసుకెళ్తు రాజకీయంగా అన్ని రంగాలలో ముందుండాలని వారిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐక్యత చాటేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సభకు ముదిరాజ్ కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పరి శంకర్, జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి గోపి విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పిసుకు గంగాప్రసాద్, ఉపాధ్యాక్షుడు యాదగిరి, కార్యదర్శి సుదర్శన్, కోశాధికారిగా నిల్లి రాజు, గ్రామ అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి కొంప అశోక్, తదితరులు పాల్గొన్నారు.

టీ-మాస్ ఫోరం నూతన కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న టి-మాస్ జిల్లా స్టిరింగ్ కమిటి సభ్యుడు

ఎడపల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్ః ఎడపల్లి మండల కేంద్రంలోని టి-మాస్ ఫోరం కార్యాలయంలో ఆదివారం టి-మాస్ జిల్లా స్టిరింగ్ కమిటి సభ్యుడు జంగం గంగాధర్ పత్రిక విలేకరుల సమవేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఎన్నికలకు ముందు అనేక హామిలు ఇచ్చిందని అందులో ప్రజలకు ఏ లక్క హమి కూడా నేరవేర్చలేదని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకై అన్ని పార్టీలు కలిసి పోరడాటానికే టి-మాస్ ఫోరం ఏర్పాటు చేసినట్లు ఆయన తె లిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో టి-మస ఫోరం కమిటిని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అదే విధంగా ఈ రోజు ఎడపల్లి మండల టి-మాస్ ఫోరం కమిటిని నూతనంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. టి-మాస్ మండల చైర్మన్‌గా బుడ్డ పోశెట్టి, మండల కన్వీనర్‌గా మాల పెద్దులు, కన్వీనర్‌గా ఎన్.రాజశేఖర్, కోకన్వీనర్‌గా బొడ సాయిలు, కమిటి సభ్యులుగా డల్లా సురేష్, కుంట సంతోష్, బండారి సాయిలు, చిన్న సాయిలు బొప్పన్న, చెవుల సాయిలు, కాశిగల గంగాధర్, సావిత్రి, సాబేర బేగం, లక్ష్మణ్‌లను కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం మండల తహాశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తామని వారితో కూడా సమస్యలు పరిష్కారం అవ్వకపోతే జనవరి 22వ తేదిన కలెక్టరేట్‌ముందు ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు.


60 సంవత్సరాల కల నేరవేరనున్న వేళ

బోధన్ , మనంన్యూస్ : బోధన్ పట్టణంలోని 9వ వార్డులో గల మున్సిఫల్ కౌటర్స్ కాలని వాసులు 60 సంవత్సరాలనుండి తహసిల్దార్ కార్యాలయం వెనుక ప్రాంతంలో నివాసముంటున్న కాలని వాసులకు నాటి నుండి నేటి వరకు ఇంటి యాజమాన్యుల హక్కు పత్రాలు లేక పోవడం పలు మార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన కుడా ఫలితం లేకుండా పోయింది. శనివారం జరిగిన మున్సిఫల్ సమావేశంలో ఎజెండాలో ఇట్టి అంశం పై చర్చించి ఏకగ్రీవ త్రీర్మాణం చేసి కాలనివాసులకు నాయ్యం జరిగేల కౌన్సిలర్లు తీర్మాణం చేసినట్లు మున్సిఫల్ చైర్మన్ ఎల్లమయ్య తెలిపారు. ఇటి తీర్మాణాన్ని హైదరాబాద్‌లోని డి.ఎం.ఎకు పంపన్నట్లు అయన తెలిపారు. కాలనివాసులకు పూర్తిగా వారు నివాసం ఉంటున్న ఇంటి యాజమాన్యం పత్రాలను త్వరలో అందించి వారికి న్యాయం చేస్తున్నామని వారు తెలపారు. మున్సిఫల్ వైస్ చైర్మన్ అబీబ్‌ఖాన్, అత్తాఉల్లా, లయాక్‌అలీ, దుప్‌సింగ్ తదితరులు ఉన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతూన్న చైర్మన్

అక్రమంగా తరలిస్తున్న నీలి కిరోసిన్ పట్టివేత


నీలి కిరోసిన్ పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది

నిజామాబాద్ క్రై, (బోధన్) ,బోధన్ మనం న్యూస్ : బోధన్ పట్టణశి వారులో బైపాస్ ప్రాతంలో వద్ద ఆదివారం ఎన్‌ఫోర్స్ మెంట్ సిబ్బంది డిప్యూటి తహస్దిర్ శేశిభూషన్, వసంత, టౌన్ ఎస్.ఐ ,ఐడి పార్టి కాన్సిస్టేబుల్ వంశీ సిబ్బంది తో చాకచక్యంగా మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తు న్న నీలి కిరోసిన్‌ను వ్యాన్‌ను పట్టుకున్నారు. ఇటి వాను బోధన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇంటి విషయం పై బోధన్ టౌన్ సి.ఐ వివరణ కోరగా మహారాష్ట్ర ప్రాతంలోని బిలోలి నుండి డీసిఎం వ్యాన్‌లో నీలికిరోసిన్‌ను బోధన్ బైపాస్ ప్రాతంలో పట్టుకున్నాట్లు అయన తెలిపారు. ఇందులో 2వేల 160 లీటర్ల కిరోషిన్ ఉందని సుమారు దాని విలువ 86వేల రూపాయిలు ఉంటుందని అయన తెలిపారు. ఇటి వ్యాన్ డ్రైవర్ పై కేసునమోదు చేసినట్లు టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

జాకోరాలో యూత్ కమిటీ ఎన్నిక

రుద్రూర్, మనంన్యూస్ : వర్ని మండలంవలోని జాకోరా గ్రామంలో ఆదివారం స్వచ్ఛ పాలిటిక్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు మండల కమిటి సభ్యుడు సాయితేజ తెలిపారు. అధ్యక్షులుగా గాండ్ల సంజీవ్, ఉపాధ్యక్షులుగా దత్తు , నవీన్, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ సహయ కార్యదర్శిగా సునిల్, కోశాధికారిగా శ్రీకాంత్ ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

చింతకుంట వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

రుద్రూర్, మనంన్యూస్ : అపూర్వ పౌండేషన్ ఆద్వర్యంలో చింతకుంట వృద్దాశ్రమంలో ఆదివారం వృద్దులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం చివరి రోజు అయినందున వృద్దులతో గడిపి పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేసినట్లు పౌండేషన్ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ యం.ఈ.వో బాంగం గాధర్ వార్డెన్ గంగామణి, పౌండేషన్ అధ్యక్షులు అశోక్‌కుమార్‌రోడే తదితరులు ఉన్నారు.

కళ కళలాడిన వైన్స్‌లు, కల్లుదుకాణాలు

రుద్రూర్,మనంన్యూస్ :రుద్రూర్,వర్ని మండలాల్లోని గ్రామాల్లో నూతన సంవత్సరం చివరిరోజు సందర్బంగా మందు బాబు వైన్స్‌లు, కల్లుదుకాణాల్లో రద్ది ఏర్పడింది. అందులో ఆది వారం కావడంతో గిరాకి బాగానే ఉందని ఆయా షాప్‌లు యజ మానులు తెలిపారు.అర్ధరాత్రి వరకు వైన్స్‌లు ఉంటాయని వారు తెలిపారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తాం

రుద్రూర్, మనంన్యూస్ : మంచి ప్రతిభ చూపే విద్యార్థులను కళాశాల తరుపున ప్రోత్సహిస్తామని బోధన్ సెయింట్ థామస్ డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్‌రోడే అన్నారు. వర్ని మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్‌కు శనివారం ట్రైనీ టీచర్స్ తరపున గోడ పత్రికను బహుకరించారు. ట్రైనీ టీచర్స్ 20 రోజుల పాటు పాఠశాలలో బోధన చేశారు. ఈ సందర్భంగా వారికి సంలహాలు, సూచనలు అందచేసిన ఉపాధ్యాయ బృందానికి అయన కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ట్రైనీ టీచర్స్ పాల్గొన్నారు.

రైతులకు 1 బీ పత్రాల పంపిణీ

రుద్రూర్, మనంన్యూస్ : కోటగిరి మండలంలోని సోంపూర్ , గన్నారం, సుద్దులం, యాద్గార్‌పూర్ గ్రామాల్లో రైతులకు శనివారం భూరికార్డులు ప్రక్షాళన సర్వేకు సంబందించిన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్బంగా తహసిల్దార్ విఠల్ మాట్లాడుతూ రైతులకు సర్వేకు సంబందించిన వివరాలను తెలియజేశారు. అనంతరం భూరికార్డులకు సంబందించిన ఐ బీ పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కృష్ణదత్తు, రైతులు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

బడాపహడ్ దర్గా దర్శించుకున్న భక్తులు

రుద్రూర్, మనంన్యూస్ : వర్ని మండలంలోని బడాపహడ్ దర్గాను ఆదివారం వివిధ ప్రాంతాలనుండి గ్రామాలనుండి భక్తులు దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కందూర్‌లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోధన్ నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

బోధన్, మనంన్యూస్ : బోధన్ నియోజక వర్గ ప్రజలకు బోధన్ నియోజక ఎమ్మెల్యే మహ్మద్ షకిల్ నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. బోధన్ ప్రజలకు కొత్త సంవత్సరం సందర్భంగా వారికి నూతన సంవత్సరంలో నియోజక వర్గంలోని ప్రజలకు సంతోషంగా ఉండాలని అయన కోరారు.

రంగులతో కోలహాలం

రుద్రూర్, మనంన్యూస్ :నూతన సంవత్సరం సందర్బంగా రం గులను కొనడానికి మహిళలు బారులు తీరుతున్నారు. రుద్రూర్, వ ర్ని మండలాల్లోని గ్రామాల్లో మహిళలు రంగుల దుకాణాల వద్ద రంగులు కొన్నారు. నూతన సంవత్సరానికి ఇంటి ముందు ముగ్గులు వేయడానికి మహిళలు ఆసక్తి చూపుతున్నా రు.

కల్లుర్కిలో 8వ స్వచ్ఛ భారత్


స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న జననియూత్ సొసైటి సభ్యులు

బోధన్ రూరల్, మనంన్యూస్ : బోధన్ మండలం కల్లుర్కి జనని యూత్ సోసైటి ఆద్వర్యంలో ప్రతి ఆదివారంలో బాగంగా ఈ ఆదివారం నాటికి 8వ స్వచ్ఛ భారత్ కార్యక్రమం జననియూత్ సోసైటి అద్వర్యంలో నిర్వహించినటు వారు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో సోమలింగేశ్వర ఆలయం, శివాలయం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని. జననియూత్ సెక్రరి సత్యనాయణ మాట్లాడుతూ ఇట్టి స్వచ్ఛ భారత్‌ను యువకులు పూర్తిగా తీసుకోని గ్రామాన్ని ఒక స్వచ్ఛ కల్లుర్కి గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపు నివ్వడం జరిగిందని. ఈదే విధంగా 25 వారాల పంటు నిరంతంగా కొనసాగుతుందని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.పవన్, సత్యనారాయణ, సతీష్, జ్ఞనేశ్వర్, మారుతి, రమేష్ , మన్మద్, సాయినాధ్, శ్రీకాంత్, వీరేశం, కపిల్, అశోక్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్
- ఘనంగా ఎస్ఎఫ్ఐ 48వ ఆవిర్భావ దినోత్సవం



ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

కామారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దానిలో భాగంగా ఎస్ఎఫ్ఐ జెండాను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ కన్వీనర్ సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970 సంవత్సరంలో కేరళ రాష్ట్రంలో త్రివేండ్రం నగరంలో ఈ దేశంలో ఉన్న ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యలతో, అధ్యాయనం పోరాటం నినాదంతో ఏర్పడిందని ఎస్ఎఫ్ఐ జెండాను భుజన వేసుకొని విద్యార్థుల సమస్యలపై గత 48 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించి ఎందరో విద్యార్థులు అమరవీరులు అయ్యారని వారి స్ఫూర్తితో నేటి విద్యార్థులు విద్యరంగా సమస్యల పరిష్కారానికై అందరికి సమాన విద్య కోసం కామన్ సంఖ్యలో ఉన్న విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చిన వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడే దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రశాంత్, హెచ్.రవికుమార్, సహాయ కార్యదర్శి ఎం.ప్రభాకర్, నాయకులు హరీష్, సమీర్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన దొన్‌పాల్ గ్రామ యువకులు

మోర్తాడ్, డిసెంబర్ 31, మనం న్యూస్: మోర్తాడ్ మండలం దొన్‌పాల్ గ్రామానికి చెందిన గ్రామ యువకులు బీజేపీ పార్టీలో చేరారు. ఆదివారం బీజేపీ మాజీ అధ్యక్షుడు పెద్దోల్ల గంగారెడ్డి ఆధ్వర్యంలో దొన్‌పాల్ గ్రామానికి చెందిన యువకులు పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో ప్రకాష్, మహేష్, గంగాధర్; శ్రీనివాస్, ప్రేమ్‌సాయి, అనిల్; సురేష్; శ్రీకాంత్; వినిత్; అరుణ్, గంగాప్రసాద్; పవన్; మహేష్; పృధ్వీ, వినోద్, పలువురు పార్టీలో చేరిన వారికి పెద్దోల్ల గంగారెడ్డి కండువాలు వేపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రెంజర్ల గంగారాం, కిషన్‌మోర్చ కార్యదర్శి నోముల ముత్యంరెడ్డి, ఒల్లెం సంతోష్, లింగాల రామాగౌడ్; బీజేపీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, గంగాస్వామి, తోట ఈశ్వర్; శ్రీనివాస్; సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, దళిత మోర్చఅధ్యక్షుడు నవీన్; సాయన్న, సంపత్, బోగ దేవేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరాంపూర్‌లో అమ్మవారికి రూ. లక్ష విరాళం

మోర్తాడ్, డిసెంబర్ 31, మనం న్యూస్: మోర్తాడ్ మండలం తాళ్లరాంపూర్ గ్రామంలోని శుక్రవారం అమ్మవారి గుడి వద్ద మరుగుదొడ్డి నిర్మాణం కొరకు లక్ష రూపాయల విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం ముంబాయి వారు గ్రామాభివృద్ధి కమిటీకి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంబాయిలతోని తాళ్లరాంపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తొటికొండ భూమేశ్వర్; సెక్రెటరీ బండి లింబాద్రి, బండి లింబాగిరి, కట్కం నాగేష్, కట్కం గంగాధర్, శివరాం, రవిందర్; సురేష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు అశోక్‌యాదవ్; దేవదాస్, చాకల సాయన్న, గడ్డం మోహన్‌రెడ్డి, భూమయ్య, సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పూర్ణనందం, తాళ్ళరాంపూర్ పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్న తిరుపతిరావు కమిటి

- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎం విఠల్



మాట్లాడుతున్న పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎం విఠల్

కామారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజులు దోపిడి అధ్యాయనానికై నియమించిన తిరుపతిరావు కమిటిని వెంటనే రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎం విఠల్ డిమాండ్ చేశారు. భిక్నూర్ మండలంలో పిడిఎస్‌యు ముఖ్యకార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి రావు కమిటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్నారు. అధిక ఫీజులు వసూలు చేసేందుకు పచ్చ జెండా ఊపారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను భరించలేక విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు నిర్వహిస్తే ఫీజుల అధ్యాయనానికై తిరుపతి రావు అధ్యక్షత కమిటి ప్రభుత్వం నియమిస్తే ఆ కమిటి అందుకు బిన్నంగా వ్యవహరించిందని అన్నారు. ఇప్పటికైనా పెరిగిన ఫీజులు భరించలేని విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చెందుతే తిరుపతి రావు కమిటి మాత్రం ప్రతి సంవత్సరం 10 శాతం ఫీజులు పెంచుకోవచ్చు అని సూచించడం సిగుగ చేటన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు మండల అధ్యక్షులు సురేర్, కార్యదర్శులు అమీర్, వెంకుల్, సమీర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బైపాస్‌రోడ్డుకు రూ.65 లక్షలు నిధుల మంజూరు

భీమ్‌గల్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని ముచ్కూర్ రోడ్డు వద్ద నుంచి బడాభీమ్‌గల్ రోడ్డు వరకు ఉన్న బైపాస్ రోడ్డుకు 65 లక్షల రూపాయలతో సీసీరోడ్డుకు బాల్కొండ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి నిధులు మంజూరు చేయడంతో భీమ్‌గల్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సీహెచ్. గంగాధర్, ప్రధానకార్యదర్శి సున్నపు ఓంకార్, ఉపాధ్యక్షుడు మూత లింబాద్రి, నల్లూరి లింబాద్రి, లక్ష్మణ్, అశోక్‌లు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుణవీర్‌రెడ్డి, జిల్లా నాయకులు దర్మనాయక్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా తెడ్డు అశోక్ ఎన్నిక

భీమ్‌గల్, డిసెంబర్ 31, మనం న్యూస్: భీమ్‌గల్ పట్టణంలోని ఎర్రొడిగల్లీ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా జవ్వ అశోక్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులు వెంకట్ రావు ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలలో ఎర్రొడిగల్లీ మున్నూరుకాపు సంఘం మాజీ కార్యవర్గ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మగుట్టపై ఆంనేయస్వామి పాలాభిషేకం

భీమ్‌గల్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని మోతె రోడ్డు మార్గంలో ఉన్న విశ్వకర్మగుట్టపై ఆదివారం ఉదయం విశ్వకర్మ భగవన్ పూజారి విఠలచారి పూజలు నిర్వహిస్తూ ఆంనేయస్వామికి పాలాభిషేకం ఘనంగా చేయడం జరిగింది. ఆంజనేయస్వామికి పంచామృతంతో పాలాభిషేకం, పూజలు చేస్తూ స్వామివారికి పప్పు, బెల్లంతో నైవేద్యంగా సమర్పించారు. విశ్వకర్మ భగవన్ దర్శనం కోసం భక్తులు హాజరై భగవన్‌ను, ఆంజనేయస్వామిని దర్శనం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజన్న, శ్రీపాద రాములు, మెండోర రాజన్న, గంగాధర్, శ్రీనివాస్, ఎం.గోవర్ధన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్లకు భూమిపూజ చేసిన మున్సిపల్‌చైర్మన్

ఆర్మూర్ ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్: ఆర్మూర్ పట్టణంలోని 9 వార్డులో కాలనీ వాసులకు స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్‌బబ్లు ఆదివారం అవగాహన కల్పించారు.14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 5 లక్షల రూపాయలతో సీసీరోడ్డు పనులు చేపట్టడం జరిగింది. అలాగే 8 వ వార్డులో సీసీ డ్రైనేజి పనులను 2 లక్ష రూపాయలతో కౌన్సిలర్‌తో పోలమధుకర్ కలిసి ప్రారంభించారు. అలాగే ఆరు కోట్ల నిధులతో రెండు లక్షలు సీసీ డ్రైనేజి పనులకు మున్సిపల్ చైర్మన్ స్వాతి సింగ్ బబ్లుకొబ్బరికాయకొట్టిపనులనుప్రారంభించారు.

తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక

ఆర్మూర్ ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్: తెలంగాణ సామాజిక ప్రజా సంఠల ఐక్య వేదిక ఆర్మూర్ మండల సదస్సు సీవీఆర్ కాలేజీ ఆధ్వర్యంలో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పి.వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎ.రమేష్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తుందని, ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏరుకల సంఘం జిల్లా కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, గిరిజన సంఘంనాయకులు లాల్యానాయక్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రాజేందర్; పద్మశాలి సంఘం నాయకులు గుండెటి శంకర్, , ఒడ్డెర సంఘం నాయకులు బొంత మత్తయ్య, పెంటకు యానియన్ నాయకులు టి.భూమన్న, భవన నిర్మాణ సంఘం నాయకులు జి.కిషన్, రైతు సంఘం నాయకులు రాజన్న, రాజమౌళి, కెవీపీఎస్ జిల్లా నాయకులు రవి, మోచి సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ; రాములు, తదితరులు పాల్గొన్నారు.

8వార్డులో స్వచ్ఛ భారత్

ఆర్మూర్ ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్: ఆర్మూర్ పట్టణంలోని కమలనెె ప్రాకాలనీలో 8 వార్డులో స్వచ్ఛ ఆర్మూర్ స్వచ్ఛ భారత్ 10 వారాలుగా కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని కమ్యూనిటీ హాల్ భవనం నుంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతంలో చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సుంకె శ్రీనివాస్, ప్రతినిధులు అబుల్ హుస్సెన్, గంగామోహన్‌రెడ్డి, దొండి కుమార్; విజయ్, సాగర్; శైలజ, నిఖిత,పాల్గొన్నారు.

అన్ని రంగాలలో అభివృద్ధికి సహకరిస్తా



నిజామాబాద్ టౌన్, డిసెంబర్ 31, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో సుభాష్‌నగర్‌లోని ఆదివారం నెహ్రూ యువకేంద్ర కార్యాలయంలో యువజన సంక్షేమ శాఖ, స్టెప్ ఆధ్వర్యంలో 28 సంవత్సరాలు సర్వీస్‌ను దిగ్విజయంగా ఆనందోత్సవాలతో పూర్తి చేయడం అదృష్టమని శాఖాధికారులు, వక్తలు కొనియాడారు. అన్నపూర్ణ 1959లో వెస్ట్ గోదావరి జిల్లాలో జన్మించి 1989లో స్టెప్, యువజన సర్వీస్ శాఖలో టైపిస్టుగా, సీనియర్ అసిస్టెంట్‌గా నిజామాబాద్ జిల్లాలో, రంగారెడ్డి జిల్లాలో ఉత్తమ సేవలు అందించారని, ప్రభుత్వ పథకాలు ద్విగ్విజయంగా అమలు చేసి టూరిజం, జాతీయ యువ ఉత్సవాలు, వివిధ రాష్ట్రాలలో జాతీయ కార్యక్రమాలకు మార్గదర్శిగా గౌహాత్, హర్యానా రాష్ట్రాలలో వ్యవహరించడమే కాకుండా సిఎంఈవై పథకానికి మంచిపేరు తెచ్చారని భక్తులు అభినందించారు. అన్నపూర్ణ తమ సర్వీస్‌లో పలు కలెక్టర్లయిన డి.వి.రాయుడు, క్రిస్టినా జడ్ చోంగ్తు, రోనాల్డ్ రాస్‌లు సన్మానించారు. శనివారం రోజున సుభాష్‌నగర్ యోగ కేంద్రంలో యోగాచార్యులు రాంచందర్, సిద్ధిరాములు ఘనంగా సన్మానించి రానున్న రోజులలో కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో శేష జీవితం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ముత్తెన్న విశిష్ట అతిథిగా ఉపేంధర్ రెడ్డి, కామారెడ్డి యువజన సంక్షేమ శాఖ అధికారి దామోదర్ రెడ్డి, సహా ఉద్యోగులు లడ్డు, ప్రకాశ్ గౌడ్, నెహ్రూయువ కేంద్ర సమన్వయకర్త ఎం.రాంచందర్ రావు, పోచయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు జీవనభృతి రూ.1000లు ఇవ్వాలి



నిజామాబాద్ టౌన్, డిసెంబర్ 31, మనం న్యూస్ : నిజామాబాద్ జిల్లాలోని లక్షలాది బీడి కార్మికులు ఘోరమైన, దుర్భరమైన జీవితాలు అత్యంత దుర్లభంగా బ్రతుకుతున్నారని లెబర్ వెల్ఫేర్ సోసైటి అధ్యక్షుడు రాపల్లె శ్రీనివాస్ అన్నారు. జీవిత కాలం దీర్ఘకాలిక వ్యాధులతో, అనారోగ్యంతో బాధలు పడుతున్నారని ఈఎస్‌ఐలో ఆపరేషన్‌లు చేయించాలని ఆయన తెలిపారు. వీరందరికి జీవనభృతి స్థలాలు లేని వారికి డబుల్ బెడ్ రూంలు నిర్మించి ఇవ్వాలని ఆయన అన్నారు. స్థలాలు ఉన్న వారికి రూ.3 లక్షలతో సబ్సిడి మంజూరు చేయాలని ఆయన అన్నారు. బీడి కార్మికులందరిని అన్ని రంగాలలో ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని అమలు చేయాలని, బీడి కార్మికులైన బట్టి, హమాలి, మునీంలు, కమిషన్ ఏజెంట్లకు న్యాయం చేయాలని డిఆర్‌ఓ వినోద్‌కుమార్‌కి బీడి వెల్ఫేర్ అధికారికి వినతి పత్రం సమర్పించారు.

ఉపాధ్యాయ సంఘం క్యావర్గ సమావేశం



బిచ్కుంద, డిసెంబర్ 31, మనం న్యూస్ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బిచ్కుంద మండల కార్యవర్గ సమావేశం ఆదివారం రోజు ప్రాథమిక పాఠశాలలో ఎస్సీ వాడ చిచ్కుంద నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిచ్కుంద తపాస్ మండల అధ్యక్షులు రచ్చ శివకాంత్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి 2003 నుండి నియమాక మైన ఉపాధ్యాయులందరికి ఓపిఎస్ విధానాన్ని తక్షనమే అమలు చేయాలని, వెంటనే ఉపాధ్యాయులు ఏకీకృతతో సర్వీస్ రూల్స్ అమలు పర్చాలని ఆయన అన్నారు.

ప్రమోషన్‌లు, బదిలీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.విజయ్‌కుమార్, స్వరూప, మెన్నావార్ జనార్ధన్, ఎం.సంజయ్, అనిత, సందిప్, మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచ కళ్యాణానికై అన్నదానం

- హమాలి సంఘం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నిజామాబాద్ టౌన్, డిసెంబర్ 31, మనం న్యూస్ : నిజామాబాద్‌లో అదివారం హమాలి సంఘం అధ్వర్యంలో ప్రపంచ కళ్యాణానికై ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని 60 దుకాణాల వారు 1200 మందికి రూ.13,550ల డోనేషన్లతో అన్న దాన కార్యక్రమ హమాలివాడిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఒకటవ పోలీస్ స్టేషన్ పర్మిషన్‌తో విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నదానంలో వివిధ వంటకాలు వండామని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమీల్ ఖాన్, జి.విఠల్, మహ్మద ఇస్మాయిల్, లక్ష్మణ్, ముజ్జు, మహబుబ్, గంగన్న, విశ్వంబర్, అమసాజి వాగ్మారే, పింకి, విష్ణు, షేక్ నవాబ్, రఫిక్, దయా, ఆయుష్‌లు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ కోశాధికారి నియామకం



వాసవి క్లబ్ కోశాధికారిగా బాశెట్టి నాగేశ్వర్

బీబీపేట్, డిసెంబర్ 31, మనం న్యూస్ : బీబీపేట్ మండలం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి103ఏ డిస్ట్రిక్ 2018 సంవత్సరానికి క్యాబినెట్ కోశాధికారిగా ఆదివారం నాడు బాశెట్టి నాగేశ్వర్‌ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ విశ్వనాథం శ్రీనివాస్, యాద నాగేశ్వర్, ఉప్పల హరిదర్ పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి శవమై దొరికాడు

వర్ని, డిసెంబర్ 31, మనం న్యూస్ : వర్ని మండలం మోస్రా గ్రామానికి చెందిన శామకూర అరవింద్ రెడ్డి (37) అనే వ్యక్తి శనివారం అదృష్యమై అదివారం శవమై దొరికాడు. వర్ని ఎస్సై చంద్ర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం అరవింద్ రెడ్డి శనివారం ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదని, కుటుంబ సభ్యులు గాలించినప్పటికి ఆచూకీ దొరకనందున పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం చింతకుంట శివారులో మోటర్ బైక్ కనిపించడంతో సమీపంలో ఉన్న నిజాంసాగర్ కాలువలో వెతికారు. కాలువ వెంబడి వెళ్లగా ఎడపల్లి మండలం అలీసాగర్ చెరువులో అరవింద్ రెడ్డి మృత దేహం లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

దినఫలం (జనవరి 1)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

జిల్లాలో టీ- మాస్ వర్క్‌షాప్‌లు నిర్వహించాలి

బోధన్ టౌన్, మనంన్యూస్ : డిసెంబర్ 31లోగా అన్ని జిల్లాలోని టీ-మాస్ వర్క్‌షాప్‌లు నిర్వహించాలని. వర్క్‌షాప్‌లకు టీ-మాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులను అదే విధంగా కలిసి వచ్చే ఇతర సంఘాలను, క్యాంపెయిన్‌కు సమయం కేటాయించే కార్యకర్తలు, నాయకులను పిలవాలని, క్యాంపెయిన్ నిర్వహించేందుకు మండలాలు, మండలంలోని జోన్స్ వారిగా నిర్దిష్టంగా పనివిభజన చేయాలని జిల్లా కన్వీనర్ పెద్ది వెంకట్‌రాములు తెలిపారు. టీ-మాస్ గ్రామ సభలు, కమిటీలు జనవరి 2-10 వరకు నిర్ణయించుకున్న భాధ్యతల ప్రకారం టీము లన్నీ గ్రామాలకు వెళ్లి గ్రామసభలు నిర్వహించాలని, గ్రామ సభలకు అన్ని కులాల వారిని, కల సంఘాల వారిని, అంబేద్కర్ యువజన, ఇతర యువజన సంఘాలు, రైతు , రైతు మిత్ర, డ్వాక్రా, మహిళా సంఘాలు, హమాళి, భవన నిర్మాణం, మేట్లు, కార్మిక, కూలీ , తదితర సంఘాలు అధ్వర్యంలో మన ఎజెండాతో కలిసి వచ్చే వారందరిని , ప్రజలను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామంలో ప్రజా ప్రతినిధులు సర్పంచులు మాజి సర్పచ్, ఎంపిటిసి,మాజీ ఎంపిటిసి , వార్డు సభ్యులు , సింగిల్ విండో చైర్మెన్, ఇతర ప్రజాప్రతినిధులను, ఇతర రాజకీయ పార్టీలలో ఉన్నా సామాజిక న్యాయం కోసం కలిసి వచ్చే వారిని గ్రామ సభలు జరపాలని గ్రామ సమస్యలు, గ్రామాభివృద్ధికి కావాల్సినవి, కుల , వర్గ సంఘాల సమస్యలు, అగ్ర కుల పేదల సమస్యలను తెలుసుకోని గ్రామ డిమాండ్స్ పత్రాలు తయారు చేయాలని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హమీలు అలాగే ఈ కమిటీలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని టీ-మాస్ రాష్ట్ర డిమాండ్స్‌తో పాటు గ్రామ సమస్యలతో కూడిన వినతి పత్రాలు కలిపి జనవరి 11,12 తేదిలలో తహసిల్దార్ , సంబంధిత అధికారులకు ఇవ్వాలని అయన కోరారు. అయన వెంట జిల్లా రైతు సంఘా కార్యదర్శి గంగాధరప్ప, యేశాల గంగాధర్, పోట్టి, గంగాధర్, బాలయ్య, అజలి తదితరులు ఉన్నారు.

'' షీ '' టీం డిసెండర్ నెల సమాచారం

నిజామాబాద్ క్రై, మనంన్యూస్ : నిజామాబాద్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని '' షీ '' టీమ్ పని వివరాలు టీమ్స్ పోలీస్ కమిషనర్ గారి పర్యవేక్షణలో ప్రస్తుతం 6 షీ టీమ్స్‌లను ఏర్పాటు చేసి, అట్టి 6 టీమ్‌లకు ఇంచార్జీగా ఒక ఇన్స్‌పెక్టర్ అధికారినినియమించి, ప్రతి షీ టీంలో ఒక ఎస్.ఐ స్థాయి అధికారి, ఇద్దరు మహిళ పోలీస్, ఇద్దరు కానిస్టేబుల్స్‌తో ఒక టీంగా పనిచేస్తున్నారని, వీరు ప్రదానంగా స్త్రీల పై వేదింపులు అధికంగా ఉండే ప్రాంతాలను ఎంచుకొని అక్కడ సాధారణ ప్రజలలో కలిసి పోయి. వీరి వద్ద ఉండే నిఘా కెమారాల ద్వారా ఆకతాయిల వేదింపులు రికార్డు చేసుకుంటారని, నేరస్వభావాన్ని బట్టి నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించుటగాని లేదా వారి పై కేసునమోదు చేయటంగాని జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత నెలలో తేది 01-12-2017 నుండి 30-12-2017 వరకు నిజామాబాద్ కమిషనరేట్‌లోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గల షీ టీమ్స్ ద్వారా పట్టుబడిన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.నిజామాబాద్ జిల్లా పరిదిలో మత్తం సంఘటనలు 12 పట్టుబడిన వారు 24, పెట్టి కేసు లు 5, 19 కేసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. 5 గురి పై కేసులు నమోదు చేశామని అయన తెలిపారు.

పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

బోధన్ టౌన్,మనంన్యూస్ : బోధన్ పట్టణంలోని జి.పి.ఎస్ దళితవాడలోని ప్రాథమిక పాఠశాలలో 2017 ముగింపు మరియు 2818 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్.ఎం సంధ్యారాణి మరియు యు.యు శశికళ విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు.



వేడుకలు నిర్వహిస్తున్న పాఠశాల సిబ్బంది

నిజామాబాద్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నిజామాబాద్ క్రై, మనంన్యూస్ : మన నూతన తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ రాష్ట్రంగా అభివృద్ధి చెందాలంటే ముందుగా శాంతి భద్రతలు అనేవి చాలముఖ్యమైనని మన రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి అలజడులు అశాంతి లేకుండా ఉన్నప్పడే మన రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి మన రాష్ట్రం బంగారు తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. కావున ప్రజలందరు శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీసులకు సహకరించాలని సి.పి కార్తీకేయ కోరారు.

కావున నూతన సంవత్సర 2018 సందర్భంగా ప్రజలందరు ఎలాంటి అభద్రతాభావంతో లేకుండా సుఖశాంతులతో ఉండాలని నిజామాబాద్ ప్రజలందరకి పోలీస్‌శాఖ తరపున అయన శుభాకాంక్షలు తెలిపారు.



జరిమానాలు విధిస్తున్న ఎస్.ఐ

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

బోధన్ క్రైం, మనంన్యూస్ : వాహనదారులు ఎలాంటి నిబందనలు లేకుండా వాహనాలు నడిపించిన వారి పై ఆదివారం రోజున బోధన్ ఎస్.ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని వాహనాలు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో సుమారు 23 కేసులు నమోదు చేశామని, 5వేల ఏడు వందల రూపాయిల వరకు జరిమానాలు విధించినట్లు అయన తెలిపారు. ఎవరైన వాహన దారులు ఎలాంటి ధృవికరణ పత్రాలు లేకుండా వాహనలు నడిపితే అటి వారి పై కేసులు నమోదు చేస్తామని అయన హెచ్చరించారు.


టీఆర్ఎస్ నాయకులకు ఇదిగో సాక్ష్యం

– అధికార బలం మీది....ప్రజల బలం మాది

– ఇక మీ అసత్యపు మాటలు చెల్లవు....?

–కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ శివకుమార్

ముత్తారం,డిసెంబర్31,మనంన్యూస్ : టీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణా లకు ఇదిగో సాక్ష్యం అని...జెడ్పీటీసీ చొప్పరి సదానందం ఇసుక ట్రాక్టర్ యజ మనులకు డబ్బులు ఇవ్వలేదు అని చెప్పడానికి నిదర్శనం ఓడేడ్ గ్రామానికి చెం దిన కటుకూరి రాజిరెడ్డినే అని శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముత్తారం టీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ పల్లె రాము చేసి న ఆరోపణాలకు రుజువులు ఇదిగో అని ముత్తారం కాంగ్రెస్ మండలం యూత్ ప్రెసిడెంట్ బియ్యని శివకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. జెడ్పీటీసీపై కావాలనే అనవసరమైన రాజకీయం చేస్తున్నారని ఇప్పటికైనా టీఆర్ఎ స్ నాయకులు జెడ్పీటీసీ చొప్పరి సదానందంపై విమర్శలు చేయడం మానుకో వాలని ఆయన హితవు పలికారు. ప్రజా సమస్యల మీద స్పందించని నాయకులు రోజు అదిగో...ఇదిగో అంటు ఆకాశం వైపు చూపించి ఆరోపణాలు చేయడం సరై న పద్ధతి కాదని ఆరోపించారు. రాజిరెడ్డికి జెడ్పీటీసీ డబ్బులు ఇవ్వకపోతే ఎందు కు రాజిరెడ్డి జెడ్పీటీసీని అడగలేదని.... దినిని రాజకీయం చేయడం వెనుక అధికార పార్టీ నాయకులకు ఏమి హస్తం ఉందని ప్రశ్నించారు. మండల


పొతపెద్ది కిష్టారెడ్డి. 29X1200 = 34800=
odead. Paid 30000=
(సంతకం)
కటుకూరి రాజిరెడ్డి 25X1200 = 30000=00
20000=00
odead.

డబ్బులు తీసుకున్నట్లు సంతకం పెట్టిన దృశ్యం

కేంద్రంలో జరుగుతున్న విషయలను గ్రామ ప్రజలు చూస్తున్నారని త్వరలోనే ఎదో ఒక్క రోజు గుణపాఠం చేప్పే రోజు వస్తుందని ఇప్పటికైనా జెడ్పీటీసీపై అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని తప్పుడు మాటలతో ఎవరిని మోసం చేయలేరని ఒక ప్రకటలో ఆదివారం బియ్యని శివకుమార్ డిమాండ్ చేసారు.

సామాజిక సేవనే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం లక్ష్యం



కేక్ కట్ చేస్తున్న దృశ్యం



పోస్టర్ అవిష్కరించిన దృశ్యం

గోదావరిఖని,డిసెంబర్31,మనంన్యూస్ : సామాజిక సేవనే పెద్దపల్లి జిల్లా అభి వృద్ధి ఫోరం లక్ష్యమని పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం అధ్యక్షులు పెద్దంపెట శంకర్ (మేర్గు) అన్నారు. ఆదివారం గోదావరిఖని సాయిలీలా ఫంక్షన్‌హాల్‌లో ఏ ర్పాటు చేసిన సమావేశంలో పెద్దంపెట శంకర్ హజరై మాట్లాడుతూ... పాత సం వత్సరానికి వీడ్కోలు చేప్పుతు...నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గత సంవత్సరంలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చెసుకుంటు పాత సంవత్సరానికి స్వస్తి పలుకుతు కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలసి ఉండాలని పేర్కోన్నారు. ఒకప్పు డు రామగుండం నియోజకరవ్గంలో ఎంతో మందికి ఉపాధి కలిగి ఉండేదని కాని నేడు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుండి ప్రజలు ఇతర ప్రదేశాలకు వెళ్లి జీవనం సాగించే పరిస్థితి నెలకోందని తెలిపారు. ఎన్నో పరిశ్రమలు ఉన్న రామ గుండం నియోజకవర్గంలో యువతకు ఉపాధి లేకుండా పోయిందని అన్నారు. అంబేద్కర్ చేప్పినట్లు ప్రతి ఒక్కరి ఆయుదం ఓటు హక్కు అని దానిని ప్రతి ఒక్కరు సాద్వినియోగం చెసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో అవకా శం వస్తే ప్రజలకు మరింత సేవలు అందిస్తానని తెలిపారు. కేసీఆర్ ఏర్పాటు చేసి న 31 జిల్లాలు ఏర్పడిన రోజే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరంను ప్రారంబించా మని, పెద్దపల్లిలో 31 మందితో రక్తదానం చేసి ప్రారంభించామని తెలిపారు. అలాగే రామగుండం నియోజకవర్గంలోని మహిళలందరికి జనవరి ఒకటవ తేది నుండి 15వ తేది వరకు ముగ్గుల సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల సంబరాలలో పాల్గోన్న ప్రతి మహిళలకు బహుమతులు ప్రదానం ఉంటుందని తెలిపారు. అనంతరం రామగుండం నియోజకవర్గంలోని ప్రజలకు, అధికారులందరికి నూతన సంవత్సర శుభకంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం ప్రధాన కార్యదర్శి మేకల మలే ష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్వచ్చంధ సంఘల సలహ దారులు దయానంద్ గాంధీ, వెలుగు సామాజిక స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు సు రబీ శ్రీధర్, మేర్గు మల్లయ్య, స్వామిగౌడ్, మండల రమేష్, దుర్గం నర్సయ్య, తాటికొండ శంకర్, లక్ష్మణ్‌గౌడ్, సత్యనారయణ,జిమ్మిడి మల్లేష్,రాజమోగిలి గౌ డ్, రాజేశ్వర్‌రావు, అబ్బుకరం, ఖాయజ్, రాజేష్, కోటేశ్ గౌడ్, బత్తుల రాజయ్య, శ్రీకాంత్, ప్రకాష్, ప్రశాంత్, హరిష్, సాయికృష్ణ, బాస్కర్, వివేక్, డాక్టర్ ముసా ఫ, మల్లయ్య, వెంకటేశం, మరేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం

– ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు మఠం శివ శంకర్

జగిత్యాల, డిసెంబర్ 31 (మనం న్యూస్)ః రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేస్తామని తెం గాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమా ర్ అన్నారు.మూడోసారి ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు శివ శంకర్, రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి, రాష్ట్ర క్రీడల, సాంస్కృతిక కార్యదర్శి ప్రభాకర్లు మల్యాల తహసీ ల్దార్ శ్రీహరి రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా కేంద్రానికి రాగా ఆదివా రం జిల్లా తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల సంఘం ఘనంగా సన్మానిం చింది. అనంతరం జగిత్యాల ఆర్డీఓ ఘంటా నరేందర్‌ను ఆయన పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేయించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సంఘం గౌరవ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శివ శంకర్ ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ భూరికార్డుల ప్రక్షాళనలో జగిత్యాల జిల్లాకు రాష్ట్రంలో తొలి స్థానం రావడానికి కారకులైన కలెక్టర్ శరత్‌ను, జాయింట్ కలెక్టర్ రాజేశంను, సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీని, ప్రత్యేకంగా కీలక శిక్షణ ఇచ్చిన రెవెన్యూ డివిజనల్ అధికారి ఘంటా నరేందర్‌ను తహసీల్దార్ల



నుండి వీఆర్ఓ, వీఆర్ఏ వరకున్న రెవెన్యూ ఉద్యోగు లను అభినందించారు. రా త్రింబవళ్లు కష్టపడి పనిచేసి న జిల్లా అధికారులను, రెవె న్యూ ఉద్యోగులను 2018 జనవరి మాసం రెండవ వారంలో సంఘం ఆధ్వర్యంలో అభినందన సమావేశం ఏర్పాటు చేసి సాన్మానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గంతో పాటుగా, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

ఎడపల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్ః ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ పరిధిలో ఆదివారం ఎడపల్లి ఎస్సై చామంతుల టాటాబాబు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లెసెన్సులు లేని వారికి వాహనల రిజిస్ట్రేషన్ పేపర్లు లేనివారికి, త్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 30 మంది వాహనదారులకు జరిమాన విధించినట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 31 సందర్భంగా రాత్రి వేళలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారికి జరిమాన విధించి కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

బారులు తీరిన మద్యం ప్రియులు



ఇందల్వాయి, డిసెంబర్ 31, మనం న్యూస్ : మండల పరిధిలోని వైన్సులలో పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతు నూతన సంవత్సరానికి స్వాగతానికి మద్యం ప్రియులు భారులు తీరడం గమనార్హం. అంగ్లేయుల నూతన సంవత్సరానికి హిందు దేశంలో మద్యం ప్రియులు బారులు తీరడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. భారతదేశంలో హిందువులకు ఉగాదిన నూతన సంవత్సరం రావడం అందరికి తెలిసిన విషయమే. కాని అన్ని తెలిసి ఈ ఆంగ్లేయుల సంవత్సరం కోసం పాట్లు పడడం విషాదకరం. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జనవరి 1వ తేదిన మా వరకు కొత్త సంవత్సరం కాదు, దేవాలయాలు తెరిచి ఉంచకూడదు అనే నిర్ణయం తీసుకున్నందుకు ప్రజలు మద్దతు తెలపడం విశేషంగా మారింది. భారత దేశంలో ఈ ఆంగ్లేయులు నూతన సంవత్సరానికి మద్దతు పలకడం ఇంక ఎన్ని రోజులు భానిసత్వం అవుతారో అని ప్రజలు ముచ్చటించుకోవడం విశేషంగా మారింది.

విశ్వశాంతి స్కూల్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



న్యూ ఇయర్ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులు

రాయికల్, డిసెంబర్ 31 (మనం న్యూస్)ః రాయికల్ మండ ల కేంద్రం లోని వి శ్వశాంతి హైస్కూల్ లో ఆదివారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భం గా పాఠశాల కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ విద్యారు లు నూతన సంవత్సరంలో ఇష్టపడి చదివి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని తద్వారా పాఠశాలకు పేరు ప్రతి ష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. కేక్ కట్ చేసి విద్యార్థిని, విద్యార్థులకు మిఠా యిలు పంపిణీ చేశారు. ఈకా ర్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉ పాధ్యాయులు, విద్యార్థిని, విద్యా ర్థులు, పోషకులు పాల్గొన్నారు.

మన దేశంలో రైస్ వెరై(టీ)స్ ఇవే!



వైట్ రైస్

వైట్ రైస్ తేలిగ్గా జీర్ణమయ్యే రకం. తిన్న తర్వాత దండిగా, శక్తి నిచ్చేదిగా ఉంటుంది. ఇందులో పిండి పదార్థాలు ఎక్కువ. మన శరీరానికి ఎక్కువగా కార్బొహైడ్రే ట్లు అవసరం. వైట్ రైస్ లో ఇవి పుష్కలం. ఫైబర్ తక్కువ. సులభం గా, వేగంగా జీర్ణమవుతుంది. తిన్న తర్వాత జీర్ణమయ్యేందుకు గంట సరిపోతుంది. అందుకే చిన్నారులకు దీన్నే పెట్టాలని సూచిస్తుంటారు. అలాగే పెద్ద వయసు వారికి కూడా ఇదే సులభమైన ఆహారం. నిజానికి వైట్ రైస్ అంటే పాలిష్డ్ చేసిన బియ్యం. మిల్లింగ్ లో బియ్యం పై పొరలను తొలగించడం వల్ల మన ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లలో చాలా వరకు కోల్పోవడం జరుగుతుంది. వైట్ రైస్ ను శుద్ధి చేసిన పిండి పదార్థంతో సమానమంటారు.



బ్రౌన్ రైస్

బలవర్ధకమైన, పోషకాలు అధికంగా ఉండే రకం బ్రౌన్ రైస్. విటమిన్లు, మినరల్స్ పుష్కలం. వీటిలో కేలరీలు తక్కువ, ఫైబర్ (పీచు) ఎక్కువ. దీని వల్ల తిన్న తర్వాత వైట్ రైస్ మాదిరిగా వెంటనే అరిగిపోయి కార్బొహైడ్రేట్లు రక్తంలో చేరిపోవు. నిదానంగా జరిగే ప్రక్రియ వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా ఉంటాయి. ఈ రకం బియ్యంలో ఉండే సహజ నూనె చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించేందుకు సాయపడుతుంది. మంచి ఆరోగ్యం కోరుకునే వారికి ఈ వెరైటీ తగినది. ఇతర వెరైటీలతో పోలిస్తే గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. బ్రౌన్ రైస్ లో కేవలం పైన ఉండే పొట్టును మాత్రమే తొలగిస్తారు. కనుక బియ్యంలో ఉండే ఏ పోషకమూ కోల్పోవడం జరగదు. అందుకే బ్రౌన్ రైస్ ఉడికేందుకు ఎక్కువ సమయం తీసుకుంటుంది. పైగా జీర్ణమయ్యేందుకు కొంచెం ఎక్కువ సమయం తీసుకుంటుంది. అందుకే మన దగ్గర తక్కువ మందే దీన్ని తింటుంటారు.



రెడ్ రైస్

ఈ రకం బియ్యం తినడానికి రుచికరంగా ఉండవు. కానీ, పోషకాలు సమృద్ధిగా లభించే రకం ఇవి. ఆరోగ్యంగా, ఫిట్ గా ఉండాలనుకునే వారికి రెడ్ రైస్ కూడా ఓ ఆప్షన్. ఈ రైస్ వల్ల ఇనుము లోపం ఉండదు. రక్తంలో షుగర్, ఇన్సులిన్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. వీటిలో విటమిన్ బీ6 కూడా సమృద్ధిగా లభిస్తుంది. విటమిన్ బీ6 అన్నది సెరటోనిన్ ఉత్పత్తికి, ఎర్రరక్త కణాల ఉత్పత్తికి తోడ్పడేది. అంతేకాదు, డీఎన్ఏ కణాల ఉత్పత్తికీ సాయపడుతుంది. రెడ్ రైస్ కు సంబంధించి పలు వెరైటీలున్నాయి. మన దగ్గర లభించేవి హిమాలయ రెడ్ రైస్. హిమాలయ రాష్ట్రాల్లో, నేపాల్, భూటాన్ దేశాల్లో పండే రకం. పొడవుగా ఉండి, లైట్ ఎరుపు రంగులో ఉంటుంది. బాస్మతి బియ్యానికి ప్రత్యామ్నాయంగా దీన్ని వాడుతుంటారు.



బ్లాక్ రైస్

అల్జీమర్స్, డయాబెటిస్ వ్యాధితో బాధపడేవారికి బ్లాక్ రైస్ చక్కని ఆప్షన్. మన దేశం లో లభించే బియ్యం రకాలతో పోలిస్తే బ్లాక్ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మరే రకంలోనూ లేవు. థాయ్ ల్యాండ్ దేశంలో ఈ వెరైటీని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మన దేశంలో మాత్రం తమిళనాడులోని చెట్టినాడ్ ప్రాంతంలో కూడా ఇది కొంత మేర సాగవుతుంది. చెట్టియార్ కమ్యూనిటీ ప్రజలు వీటిని ఉపయోగిస్తుంటారు.


బాస్మతి రైస్

మన దేశంలో లభించే ఇతర వెరైటీల కంటే బాస్మతి రకం బియ్యంలో పీచు భాగం 20 శాతం అధికం. బాస్మతి రైస్ లో గ్లైసిమిక్ ఇండెక్స్ మోస్తరుగా ఉంటుంది. దీనివల్ల డయాబెటిస్ ఉన్న వారికి ప్రయోజనం. వైట్ రైస్, బ్రౌన్ రైస్ మాదిరిగానే.... బాస్మతీ బియ్యంలోనూ పాలిష్ పట్టని బ్రౌన్ రకం, బాగా మిల్లింగ్ చేసిన వెరైటీలున్నాయి. బాస్మతి బియ్యానికి ప్రత్యేక పరిమళం కూడా ఉంటుంది. ఎందుకంటే ఇందులో 2 అసెటిల్ 1 పైరోలిన్ అనే కెమికల్ ఉండడం వల్లే. బాస్మతి రైస్ కు మన దేశమే ఫేమస్. అమెరికాలో ఈ వెరైటీని పండిస్తున్నప్పటికీ మన దేశం ఉత్పత్తి చేసే బియ్యంతో పోలిస్తే నాణ్యత తక్కువ. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాల్లో భారత బాస్మతి బియ్యానికి డిమాండ్ చాలా ఎక్కువ.



జాస్మిన్ రైస్

ఈ బియ్యంలో ఉండే అమైనో యాసిడ్స్ కండరాల నొప్పులను తగ్గిస్తుంది. ఇది బాస్మతి బియ్యం మాదిరే ఉంటుంది. థాయ్ ల్యాండ్ లో పండే రకం ఇది.



వైల్డ్ రైస్

బ్రౌన్ రైస్ తో పోలిస్తే వైల్ రైస్ లో ప్రొటీన్లు ఎక్కువ. కార్బొహైడ్రేట్లు తక్కువ. విటమిన్ ఏ, ఫోలిక్ యాసిడ్, ఒమేగా ఫ్యాటీ3 యాసిడ్స్ లభిస్తాయి. అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ వెరైటీని సాగు చేస్తారు.

బ్రౌన్ రైస్, వైట్ రైస్ మధ్య తేడా

రెండింటిలోనూ కార్బొహైడ్రేట్లు ఎక్కువే. కాకపోతే బ్రౌన్ రైస్ అన్నది బియ్యంపై పొట్టు తప్ప మరే భాగమూ తొలగించనిది. ఇందులో బ్రాన్, జెర్మ్ అలానే ఉంటాయి. దీంతో వైట్ రైస్ తో పోలిస్తే బ్రౌన్ రైస్ తిన్న వారిలో కార్బొహైడ్రేట్లు అన్నవి వెంటనే రక్తంలో కలిసిపోకుండా నిదానంగా కలుస్తాయి. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. దీనివల్ల స్ట్రోక్, గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్ ముప్పు తగ్గిపోతుంది. సాధారణంగా పురుషులు అయితే 50 ఏళ్ల లోపు వయసున్న వారికి రోజుకు 38 గ్రాముల ఫైబర్ అవసరం, అదే 50 ఏళ్లపైన వయసున్న వారికి రోజుకు 30 గ్రాముల ఫైబర్ కావాల్సి ఉంటుంది. మహిళల్లో ఇది 25, 21 గ్రాముల మేర కావాల్సి ఉంటుంది. బ్రౌన్ రైస్ లో ఫైబర్ ఎక్కువ.

మాంగనీస్: ఆహారాన్ని శక్తిగా మార్చేందుకు, యాంటీ ఆక్సిడెంట్ల ఫంక్షన్ కోసం మాంగనీస్ అవసరం. కానీ, వైట్ రైస్ లో ఇది ఉండదు. బ్రౌన్ రైస్ లో సమృద్ధిగా లభిస్తుంది.

సిలీనియం: ఇది కూడా బ్రౌన్ రైస్ లో తగినంత లభిస్తుంది. థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి, యాంటీ ఆక్సిడెంట్ల ఉత్పత్తి, రోగ నిరోధక వ్యవస్థ పనితీరులో దీనిది కీలక పాత్ర.

మెగ్నీషియం: వైట్ రైస్ తో పోల్చుకుంటే బ్రౌన్ రైస్ లో మెగ్నీషియం తగినంత ఉంటుంది. ఎముకల పటిష్ఠతకు, కణాల ఉత్పత్తికి, కండరాల సంకోచానికి, రక్తం గడ్డకుండా చూసేందుకు ఇది చాలా అవసరం.

బియ్యం ఎన్ని భాగాలు

పైపొట్టు, బ్రాన్, జెర్మ్ గా పేర్కొంటారు. వడ్లను మిల్లింగ్ చేస్తే పై పొట్టు పోయి బియ్యం వేరవుతాయి. అన్ని రకాల బియ్యంలో చేసే ప్రక్రియ ఇదే.

పొట్టు కింది భాగంలో ఉండేది జెర్మ్. ఇది పోష కా హార గని. బి విట మి న్లు, మిన ర ల్స్, ప్రొటీ న్లు ఉంటా యి. బియ్యం పైపొరను బ్రాన్ (తవుడు) అంటారు. ఈ లేయర్ గోధుమ రంగులో ఉంటుంది.

ఈ లేయర్ లో కీలకమైన పోషకాలు, బి విటమిన్లు ఉంటాయి. కానీ, పాలిష్డ్ పట్టిన వైట్ రైస్ లో ఇవన్నీ పోతాయి.

పోషకాల పరంగా ఉండే తేడా

బ్రౌన్ రైస్ అన్నవి బియ్యంపైన ఉండే బ్రౌన్, జెర్మ్ లను తొలగించని రకం. కానీ వైట్ రైస్ లో వీటిని తొలగిస్తారు. అందుకే బ్రౌన్ రైస్ లో మెగ్నీషియం, ఇతర మినరల్స్ ఎక్కువగా లభిస్తాయి. ఒక కప్పు వైట్ రైస్ లో ఒక గ్రాము ఫైబర్ (పీచు పదార్థం) ఉంటే, బ్రౌన్ రైస్ లో మాత్రం నాలుగు గ్రాముల పీచు పదార్థం ఉంటుంది. పీచు తగినంత తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్లు (బియ్యంలో ఎక్కువగా ఉంటాయి) రక్తంలో చక్కెరలుగా మారే వేగం తగ్గుతుంది. బ్రౌన్ రైస్ లో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. ఒక్క బ్రౌన్ రైసే కాదు... పొడవుగా ఉండే బియ్యం రకాల్లో పొట్టి రకం బియ్యాలతో పోలిస్తే గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. అందుకే బ్రౌన్ రైస్ ఆరోగ్యానికి మంచివని చెబుతుంటారు. కాకపోతే చిన్నారులు, 60 ఏళ్లు దాటి జీర్ణ పరమైన సమస్యలున్న వారికి లైట్ పాలిష్డ్ బియ్యం వాడుకోవడం మంచిది.

షార్ట్ గ్రెయిన్: ఇవి చిన్నగా, గుండ్రంగా ఉంటాయి. ఉడికించినప్పుడు బాగా ఉబ్బి, మెతుకులు అతుక్కుని ఉంటాయి. దీన్నే పెర్ల్ రైస్ లేదా రౌండ్ గ్రెయిన్ రైస్ అని కూడా అంటారు. పార్ బాయిల్ రైస్, అంబేమోహర్, దుబ్రాజ్, గౌరి రకాలు ఈ రకమే. వీటిలో వీటిలో గ్లైసిమిక్ ఇండెక్స్ అధికం. అలాగే, విటమిన్ బి, పొటాషియం కూడా ఎక్కువే.

మీడియం గ్రెయిన్: ఇవి మధ్యస్థ ఆకారంలో ఉంటాయి. వీటిలో తేమ ఎక్కువగా ఉంటుంది. సోనామసూరి, కామ, పతారా, శ్రావణి రకాలు ఇవే. సాంబమసూరి, బీపీటీ 5204, హెచ్ఎంటీ కూడా మీడియం గ్రెయిన్ రకాలే.

లాంగ్ గ్రెయిన్ రైస్: ఇవి పొడవుగా ఉంటాయి. ఉదాహరణకు బాస్మతి, జాస్మిన్ రకాలు. బాస్మతి కంటే చౌక రకం జాస్మిన్. వీటిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ.

తెలంగాణ గాండ్ల, తేలికుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

– జిల్లా అధ్యక్షుడిగా డి.జి.సాయన్న ఏకగ్రీవం ఒ



నగదు ప్రోత్సహాకాన్ని అందజేస్తున్న సంఘం సభ్యులు

ఎడపల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: తెలంగాణ గాండ్ల తెలికుల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని అశోక్‌నగర్ గార్డెన్‌లో గాండ్ల, తేలికుల సంఘం జిల్లా ఎన్నికలు నిర్వహించారు. తెలంగాణ గాండ్ల, తేలికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్వాయి కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో గాండ్ల తేలికుల సంఘం జిల్లా అధ్యక్షునిగా డి.జి.సాయన్న (నిజామాబాద్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్వాయి కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యాక్షునిగా రవిశెట్టి సాయిలు (మంగళ్‌పాడ్), ప్రధాన కార్యదర్శిగా చౌడరపు సత్యనారాయణ (ముప్కాల్), కోశాధికారిగా పనిగెర గంగారాం (హున్సా), కార్యదర్శిగా రాసమల్ల మారుతి (రెంజల్, బోర్గాం), కార్యనిర్వహక కార్యదర్శిగా బీర్కల్‌వాల్ రమేష్ (మందర్నా) ప్రచార కార్యదర్శిగా కాసోల్ల లక్ష్మణ్ (సాలూర), అధికార ప్రతినిధి బునాది సాగర్ (అర్గుల్) గౌరవ అధ్యక్షునిగా డాక్టర్ గాండ్ల రాములు (నవి పేట్)లను ఏకగ్రీవ ంగా ఎన్నుకోగా, గాండ్ల తేలికుల యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా కూతురు ఓం శంకర్ (కంజర్), ఉపాధ్యాక్షులుగా బోడ్డు కమలకర్ (కమ్మర్ పల్లి), ప్రధాన కార్యదర్శిగా రాసమల్ల పవన్ (బోర్గం), తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇంద ల్వాయి కిషన్ తెలిపారు. అనంతరం గాండ్ల తేలికులంకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎస్సెస్సిలో ఉత్తీర్ణత సా ధించినం దున వారికి గాండ్ల తే లికు ల సంఘం నుండి నగదు ప్రోత్సహాన్ని అందజేశారు. గాండ్ల కులస్తులు అన్ని రంగాలలో ముందుండాలని, ఐక్యతతో తమ హక్కుల సాధనకు కృషి చేయాల ని అన్నారు. ఈ సంద ర్భంగా ఆర్థిక, సామాజికం గా అభివృద్ధి చెందుతు హక్కులు సాధించుకుందావని ఆయన పిలుపు నిచ్చారు.



నూతనంగా ఎన్నికైన గాండ్ల, తేలికుల సంఘం కార్యవర్గం



అయ్యప్ప స్వామి వారి తిరువాభరణముల ఊరేగింపు




స్వామివారి అభరణాలతో ఊరేగిస్తున్న అయ్యప్పలు

కావమా రెడ్డి కల్చరల్, డిసెంబర్ 31, మనం న్యూస్: కామారెడ్డి జిల్లా స్థానిక అయ్యప్ప నగర్‌లో గల శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 28వ మండల పూజ మహోత్సవముల్లో భాగముగా అదివారం రరోజున స్వామి వారికి ఉదయం 4.30 గంటలకు సుప్రబాత సేవ, 5 గంటలకు గణపతి హోమం, తదనంతరం 6.30 గంటలకు ఉప పూజ మొదలగు పూజాది కార్యక్రమాలు వారి తిరువాభరణం సింగారిమేళంతో శ్రీ చిల ప్రభాకర్ గురు స్వామి ఇంటి నుండి ప్రధాన ద్వారముల గుండా అయ్యప్ప దేవాలయం వరకు అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపులో అయ్యప్ప స్వాములు స్వామివారి అభరణములను తలపై మోస్తు సింగారి మేళం వాయిద్యంతో నృత్యం చేస్తు భక్తి పారవశ్యంలో పరవసించిపోయారు. శ్రీ స్వామివారి తిరువాభరణంలా పెట్టెలను దే వారి నర్సింగ్ రావు గురుస్వామి, మెడిశెట్టి వెంకటేశం గురుస్వామి, పార్శి శ్రీనివాస్ కన్నె స్వామి, తదితర పల్లకి సేవ మొదలగు సేవలను నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు స్వాములందరికి భిక్ష మహో అన్నప్రసాదం, విశేష అభరణాలతో స్వామివారిని అలంకరణ చేసి, పూర్ణాహుతి, సర్వబతి, హార తి, పడి హారతి మొదలగు కార్యక్ర మాలు నిర్వహించి, భక్తులందరికి అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి భక్తులు పాల్గొన్నారు.



స్వామివారి పల్లకి సేవలో ఊరేగింపు చేస్తున్న స్వాములు

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జాగ్రఫీ

1. **కిందివాటిలో ట్రపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?**
1) దక్కన్ పీఠభూమి
2) ఉత్తర మైదానాలు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

2. **హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?**
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం

3. **కిందివాటిలో సరికాని జత ఏది?**
1) అజంతా గుహలు - మహారాష్ట్ర
2) బాబుబుడాన్ కొండలు - అసోం
3) పళని కొండలు - తమిళనాడు
4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక

4. **నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?**
1) అనైముడి 2) ఉదకమండలం
3) దొడబెట్ట 4) కల్సూభాయ్

5. **పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?**
1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి

6. **జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?**
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్

7. **దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?**
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గోవా 4) కర్ణాటక

8. **దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?**
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూరా పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

9. **పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?**
1) గురుశికార్ 2) అనైముడి
3) సారమతి 4) దూప్‌గఢ్

10. **అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?**
1) కర్ణాటక 2) కేరళ
3) తమిళనాడు 4)మహారాష్ట్ర

11. **పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?**
1) ఆరావళి పర్వతాలు - గురుశికార్
2) అన్నామలై కొండలు - అనైముడి
3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
4) రాజమహల్ కొండలు - సారమతి

12. **సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?**
1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్

13. **గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?**
1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్

14. **కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?**
1) పళని కొండలు
2) నీలగిరి కొండలు
3) అన్నామలై కొండలు
4) ఇలైమలై కొండలు

15. **వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?**
1) తపతి 2) నర్మద
3) సోన్ 4) చంబల్

16. **సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?**
1) తపతి 2) నర్మద
3) సబర్మతి 4) గోదావరి

17. **మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?**
1) సాత్పూర పర్వతాలు
2) వింధ్య పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

18. **రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?**
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక

19. **భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?**
1) ఆరావళి పర్వతాలు
2) పశ్చిమ కనుమలు
3) వింధ్య, సాత్పూర పర్వతాలు
4) సహ్యాద్రి పర్వతాలు

20. **క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?**
1) మౌంట్ అబూ 2) ఊటీ
3) కొడైకెనాల్ 4) పచ్‌మరి

21. **పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?**
1) మహదేవ్ కొండలు
2) కైమోర్ శ్రేణులు
3) రాజమహల్ కొండలు
4) పళని కొండలు

22. **పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?**
1) కార్డమమ్ 2) షెవరాయ్
3) అన్నామలై 4) నీలగిరి

23. **మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?**
1) రాజస్థాన్ 2) తమిళనాడు
3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్

24. **భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?**
1) పశ్చిమ కనుమలు
2) నీలగిరి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

25. **షెవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?**
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) గుజరాత్

26. **హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?**
1) పూర్వ కేంబ్రియన్
2) పేలియోజోయిక్
3) మీసోజోయిక్ 4) టెర్షియరీ

27. **ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?**
1) పెన్నా 2) కావేరి
3) మహానది 4) గంగానది

28. **జతపరచండి**

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-c, ii-a, iii-d, iv-b

29. **దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?**
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఆరావళి పర్వతాలు
4) వింధ్య, సాత్పూర పర్వతాలు

30. **థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?**
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర శ్రేణులు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

31. **కల్సూభాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?**
1) మహారాష్ట్ర 2) కేరళ
3) కర్ణాటక 4) తమిళనాడు

32. **కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?**
1) బాబు బుడాన్ కొండలు
2) ఇలైమలై పర్వతాలు
3) పంచమలై కొండలు
4) కైమూర్ పర్వత శ్రేణి

33. **కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?**
1) హిమాలయాలు
2) ఆరావళి పర్వతాలు
3) పశ్చిమ కనుమలు
4) వింధ్య పర్వతాలు

34. **గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?**
1) హిమాలయాలు
2) సహ్యాద్రి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

35. **భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?**
1) కావేరి నది 2) శివ సముద్రం
3) జోగ్ నది 4) శరావతి

36. **తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?**
1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
3) ఖోండలైట్, షిస్ట్
4) ఖోండలైట్, చార్నోకైట్

37. **కిందివాటిలో సరికాని జత ఏది?**
1) మెరీనా బీచ్ - తమిళనాడు
2) కోవలం బీచ్ - కేరళ
3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్

38. **కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?**
1) జువ్వాది కొండలు
2) మైకాల్ పర్వతాలు
3) గొండుమలై కొండలు
4) పంచమలై కొండలు

39. **కేరళలోని తీరాన్ని ఏమంటారు?**
1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
3) మలబార్ తీరం 4) చోళ తీరం

40. **అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?**
1) కోరమండల్ 2) కొంకణ్
3) మలబార్ 4) వంగ

41. **ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?**
1) ఉత్కళ మైదానం
2) గుజరాత్ మైదానం
3) కొంకణ్ మైదానం
4) కేరళ మైదానం

42. **మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?**
1) మలబార్ మైదానం
2) వంగ మైదానం
3) కొంకణ్ మైదానం
4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం

43. **లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?**
1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
3) కొంకణ్ తీరం 4) వంగ తీరం

44. **దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?**
1) థల్‌ఘాట్, పాల్‌ఘాట్
2) పాల్‌ఘాట్, పెన్‌కోట్టై ఖాళీ ప్రదేశం
3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్

45. **మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?**
1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
3) మతేరాన్ 4) చికల్‌దానా

46. **మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?**
1) కోర్స్ 2) థరియన్
3) కాయల్స్ 4) కోస్

47. **కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?**
1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) కర్ణాటక

48. **కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?**
1) పంచమలై కొండలు
2) షెవరాయ్ కొండలు
3) పాలకొండలు 4) పళని కొండలు

49. **నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?**
1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
2) కోరమండల్ తీరం
3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం

50. **బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?**
1) కొంకణ్ మైదానం
2) కెనరా మైదానం
3) మలబార్ మైదానం
4) వంగ మైదానం

51. **యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?**
1) కర్ణాటక 2) గోవా
3) కేరళ 4) మహారాష్ట్ర

52. **పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?**
1) గూడూరు 2) గుడలూరు
3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు

బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- **కోర్సులు:** బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- **అర్హత:** 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.2750 (మహిళలకు రూ.2250)
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 13, 2018
- **వెబ్‌సైట్:** www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

1. **2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?**
   1) 2008 2) 2009
   3) 2010 4) 2011
2. **2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?**
   1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
   3) టోరంటో 4) దుబాయ్
3. **2017 జూలై 15న ప్రతిష్టాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?**
   1) వీనస్ విలియమ్స్
   2) ఏంజెలిక్ కెర్బర్
   3) గార్బిన్ ముగురుజా
   4) కరోలిన్ వోజ్నియాకి
4. **2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?**
   1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
   3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ
5. **ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?**
   1) మార్చి 12 2) మార్చి 15
   3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15
6. **గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?**
   1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
   3) హేమంత్‌రావు
   4) రాజేంద్రసింగ్ బాబు
7. **2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్టాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?**
   1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
   3) అర్చనా వర్మ 4) బృందా మదన్
8. **కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?**
   1) నార్వే 2) బంగ్లాదేశ్
   3) యునైటెడ్ కింగ్‌డమ్
   4) నెదర్లాండ్స్
9. **బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్‌ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?**
   1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
   2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
   3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
   4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా
10. **ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?**
    1) జనవరి రెండో గురువారం
    2) ఫిబ్రవరి రెండో గురువారం
    3) మార్చి రెండో గురువారం
    4) ఏప్రిల్ రెండో గురువారం
11. **ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
    1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
    3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో
12. **భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?**
    1) 1857 2) 1867
    3) 1877 4) 1887
13. **కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?**
    1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
    3) పాట్నా హైకోర్టు
    4) గుజరాత్ హైకోర్టు
14. **ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?**
    1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
    3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ
15. **న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?**
    1) శకుంతల 2) అహల్య
    3) దమయంతి 4) సరస్వతి
16. **మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?**
    1) ఫోర్డ్ 2) వోల్వో
    3) జనరల్ మోటార్స్ 4) టయోటా
17. **ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?**
    1) ఆల్మటి, కజకిస్థాన్
    2) లాగోస్, నైజీరియా
    3) కరాచీ, పాకిస్థాన్
    4) బుకారెస్ట్, రుమేనియా
18. **ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?**
    1) చెన్నై 2) ముంబై
    3) బెంగళూరు 4) న్యూఢిల్లీ
19. **ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?**
    1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
    3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్
20. **భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి**
    1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
    3) ఆర్మీనియా 4) మారిషస్
21. **ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?**
    1) స్వీడన్ 2) నార్వే
    3) నెదర్లాండ్స్ 4) జర్మనీ
22. **కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?**
    1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
    3) సామాజిక సేవ 4) ప్రజా సేవ
23. **ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?**
    1) 31 2) 41 3) 33 4) 43
24. **ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?**
    1) అమెజాన్ 2) ఒరాకిల్
    3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే
25. **ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)**
    1) కిరణ్ మజుందార్ షా
    2) చందా కొచ్చర్
    3) సావిత్రి జిందాల్
    4) అరుంధతీ భట్టాచార్య
26. **ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?**
    1) థియో ఎప్‌స్టీన్ 2) జాక్ మా
    3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిండా గేట్స్
27. **ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?**
    1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
    3) రిలయన్స్ జియో 4) బీఎస్‌ఎన్‌ఎల్
28. **'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?**
    1) మహారాష్ట్ర 2) తెలంగాణ
    3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
29. **2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?**
    1) పనాజీ 2) న్యూఢిల్లీ
    3) వారణాసి 4) భోపాల్
30. **2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?**
    1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
    3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా
31. **భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?**
    1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
    3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 2; 6) 3; 7) 1; 8) 4;
9) 2; 10) 3; 11) 4; 12) 2;
13) 2; 14) 4; 15) 3; 16) 2;
17) 1; 18) 3; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4;
25) 4; 26) 1; 27) 2; 28) 4;
29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి



నర్సంపేట, డిసెంబరు 31 మనం న్యూస్ : ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెల్లాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కల్లెపల్లి ప్రణయదీప్‌మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఎంఇఎఫ్ ముఖ్యనాయకుల సమావేశాన్ని అధివారం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కడియం శ్రీహరి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెల్లి టిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్దిని చాటుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జనవరి 15 వరకు మంద కృష్ణ చేపడుతున్న నిరహారదీక్షకు కార్యకర్తలు ఆధికస ంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఆనంద్, తడుగుల విజయ్,కొమ్ముల సతీష్, బిర్రు సంజీవ, సాల్మన్, బాబు, వేల్పుగొండ రాజు, నరేష్, రాజేష్, కొమురయ్య, మహేందర్‌లు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా గిరగాని



సురేష్,



శ్రీనీవాస్

నెక్కొండ, డిసెంబరు 31,మనంన్యూస్; జాతీయ బిసి సంక్షేమ సంఘం రూరల్ జిల్లా ఉపాద్యాక్షులుగా కారింగుల సురేష్, కార్యదర్శిగా గిరగాని శ్రీనీవాస్‌లను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు పూజారి సాంబయ్య ఆదివారం తెలిపారు. మండలంలో బిసి ఐక్యత కోసం చేస్తున్న కృషిని గుర్తించి జిల్లాకమిటిలో ప్రధాన్యత ఇచ్చామన్నారు. అగ్రవ ర్ణ కులాల దోపిడికి గురవుతున్న బిసిలను అగ్రభాగాన నిలిపేందుకు చేస్తున్న కృషిలో భాగంగా కమిటీలను బలోపేతం చేస్తామని అన్నారు. బిసిలందరూ ప్రభుత్వం ప్రవేవపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. అంతేగాకుండా బిసి రిజేర్వేషన్ల ప్రభుత్వాలపై ఉద్యమం చేయావల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్భంగాసురేష్, శ్రీనీవాస్ మాట్లాడుతు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా బిసి సంక్షేమం కోసం పాటుపడుతామని అన్నారు. తమ నియామానికి సహకరించిన సంఘం జాతీయ కార్యదర్వికోల జనార్థన్. సోషల్ డెమోక్రసి రాష్ట్ర జెఎసి ఉపాద్యక్షులు బండారి రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

వాసవిక్లబ్ అధ్యక్షుల ఎన్నిక



ఖానాపురం, డిసెంబర్ 31, మనం న్యూస్: మండలవాసవి క్లబ్ అద్య క్షునిగా కొత్త నాగవెంకట సురేష్‌ను ఎ క ్ర గీ వ ం గా ఎన్నుకున్నారు. అనంతరం ప్రొద్దుటూరి వాసును కార్యదర్శిగా , కోశాదికారి శంకరయ్యలతో పాటు డివిజన్ కోఆర్డినే టర్‌గా ఊట్కూరి సాంబయ్య, జిల్లా కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వర్లు , గౌరవ అద్యక్షునిగా శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈఎన్ని కను జోన్ చైర్మన్ మల్యాల వినయ్,వనిత క్లబ్ అద్యక్షురాలిగా రమ్య, కార్యదర్శిగా వరలక్ష్మిలను ఎన్నుకున్నారు. డివిజన్ కోఆర్డినేటర్‌గా సాంబయ్య, జిల్లా కోఆర్డినేటర్‌గా కర్నాటి వెంకటేశ్వర్లు, గౌరవ అద్యక్షు డు శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వెంక టేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గుండా ప్రకాశ్, తాళ్లపెల్లి వాసుదేవ్, మాజి అద్యక్షుడు సాంబయ్య, లు పాల్గొన్నారు.

రైతన్నకు కొత్తసంవత్సరం కొత్తకానుక...

వరంగల్‌రూరల్‌జిల్లాప్రతినిధి,మనంన్యూస్; తెలంగాణ రైతాంగానికి మంచి రోజులు రానున్నాయి. వారి విద్యుత్ కష్టాలకు చెక్ పెడుతూ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సర్కార్ అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సర ఫరాకు ఏర్పాట్లు చేసేసింది. ఈ పథకాన్ని అన్నదాతకు కొత్త సంవత్సరపు కానుకగా ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. దీంతో అన్నదాత కళ్లల్లో కొత్త మెరుపులు కనిపిస్తున్నాయి. ప్రగతిపథంలో దూసుకెళ్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగువేయనుంది. దేశంలోనే తొలిసారిగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు పూర్తి చేసింది. అర్ధరాత్రి నుంచే సాగుకు నిరంతరం కరెంటు ఇస్తుంది.కొత్త ఏడాది సందర్భంగా సరికొత్త నిర్ణయం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంది. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 24 గంటల విద్యుత్ అందించనుంది. ముఖ్యమంత్రి కెసీఆర్ ఆదేశాలతో 12 గంటల 1 నిమిషాల నుంచి సరఫరా ప్రారంభించి రైతాంగానికి నూతన సంవత్సర కానుక ఇస్తున్నారు అధికారులు..జిల్లా వ్యాప్తంగా సుమారు 60 వేల ఉన్న పంపుసెట్లకు 24 గంటల పాటు నిరంతరాయంగా వి



ద్యుత్ సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరిగిపోయాయి. 24 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వడం ద్వారా ఏర్పడే డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసిన విద్యుత్ సంస్థలు అందుకు కావల్సిన విద్యుత్‌ను సమకూర్చుకోవ డానికి వ్యూహం ఖరారు చేశాయి. జిల్లా విద్యుత్ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమావేశాలు నిర్వహించారు. విద్యుత్ సరఫరా వల్ల పడే లోడ్‌లు, ఎక్కువ లోడ్‌లు వచ్చినప్పుడు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. మార్చి నాటికి 11వేల మెగావాట్లకు పైగా డిమాండ్ వస్తుందని అంచనా వేశారు. దానికి తగినట్లు విద్యుత్‌ను సమకూర్చడానికి ఏర్పాట్లుచేశారు. పంపిణీ. సరఫరా వ్యవస్థలు సక్రమంగా నడిచేటట్లు చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తమకు తెలియజేయాలని, అన్ని మండలాల అధికారులు అప్రమత్తగా ఉండి, ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

ఆనందంలో రైతులు...

రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్‌ను ప్రవేశపెట్టడంతో అన్నదాతలకు అనందాలకు అవదులు లేకుండా పోయాయి. గతంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక పోవడంతో రైతులు తికమకపడేవారు. ఇప్పుడు 24 గంటల కరెంట్‌తో నిత్యం వ్యవసాయపనులు చేసుకునేందుకు వీలుగా ఉంది. అంతేగాక రాత్రి వేళల్లో వ్యవసాయబావుల వద్దకు పోయో పరిస్థితి లేదంటూ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పాకాల సరస్సులో అయ్యప్ప జలక్రీడలు, జలాబిషేకాలు



జలక్రీడల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, తదితరులు

ఖానాపురం, డిసెంబరు 31, మనం న్యూస్: ప్రపంచంలో పేరు ప్రతిష్టలు గాంచిన పాకాల సరస్సులో అయ్యప్ప స్వామి వేణు, వీరంనేని సగర్‌రావు ఆద్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో అయ్యప్పస్వామి జలక్రీడలను, జలక్రీడలను నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి భారీపూజలు నిర్వహించి అయ్యప్ప జలక్రీడలలో మండల ఎంపిపి తక్కళ్లపెల్లి రవిందర్‌రావు, జెడ్పిటిసి ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షుడు శాఖమూరి హరిబాబు, సర్పంచ్ తక్కళ్లపల్లి రమేష్‌తో పాటు తదితర అయ్యప్పస్వాములు పాల్గొని ఘనంగా అయ్యప్పస్వామి జలక్రీడలు నిర్వహించారు. గురుస్వామి అయ్యప్ప భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈసందర్బంగా గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్పస్వామికి జలాభిషేకాలు చేయడం వాతావరణం అనుకూలించి వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండుతాయని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో స్వాములు డిఎస్ మూర్తి, సౌభాగ్యవతి, సంజీవరావు, వేణులతో పాటు డివిజన్ అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

డ్రంకండ్ డ్రైవ్‌ను చేపట్టిన పోలీసులు



దుగ్గొండి, డిసెంబరు 31, మనం న్యూస్ : తర్టీఫస్ట్,నూతనసంవత్సర వేడుకలను పురస్కరించుకొంటున్న సందర్భంగా అట్టి నూతన సంవత్సర వేడుకలల్లో ఏలాంటి అపశృతులు దొర్లకుండా చూసుకునేందుకు పోలీసులు తమ డేగకళ్లతో డ్రంక్ అండ్‌డ్రైవ్ కార్యక్రమాన్ని రాత్రి తెల్లవార్లు విస్తృతంగా చేపట్టారు. పోలీసులు ఇదివరకే డ్రంక్‌అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని గూర్చి నూతన సంవత్సర వేడుకల గూర్చి సంబందిత ప్రసాదసాదనాలతో ప్రజలకు ముందస్తు అవగాహన చేపట్టడంమూలాన తర్టీఫస్ట్ నూతనసంవత్సర వేడుకలు ప్రశాంతవాతావరణంలో జరిగాయి ఇందుకు దుగ్గొండి ఫోలీసులు ఎంతో వోర్పునేర్పుతో వ్యహరించి నూతన సంవత్సర వేడుకలని సుఖాంతం చేస్తున్నారు.యువకులు సైతంపోలీసులు చేపట్టిన అవగాహణ కార్యక్రమాన్ని ఆచరనలోకితీసుకుని ఎంతో క్రమశిక్షణతో కూడిన తర్టీఫస్ట్ నూతనసంవత్సర వేడుకలను చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఊరడి.భాసక్కర్‌రెడ్డి, శ్రీనువాస్ దేవేందర్ పాల్గొన్నారు.

పెద్ది సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరికలు



పార్టిలో చేరిన వారితో పెద్ది

నల్లబెల్లి డిసెంబరు 31 మనం న్యూస్: మండలంలోని బొల్లేనిపల్లి, ఆర్యానపల్లి,రామతీర్థం, బిల్లానాయక్ తండ, శనిగరం గ్రామాలలో ఆదివారం నిర్వహించిన రెండో విడత పల్లేప్రగతి కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఆర్యానపల్లి యంపిటిసి సభ్యురాలు మాలోతు సంధ్యరాణి ప్రతాప్ సింగ్ లతో పాటు వివిద పార్టిలకు చేందిన 200 మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టిలో చేరారు.ఈసందర్బంగా పెద్ది మాట్లాడుతు రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టిలో చేరుతున్న కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను అందరు వినియోగించుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు గ్రామాలలో ఉన్న సమస్యలను తిర్చీ,అన్నివిధలుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే పల్లేప్రగతి ప్రధాన ఉద్దేశమన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక యంపిపి సారంగా పాణి,వైస్ యంపిపి రాజేశ్వర్ రావు,టిఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్,సట్ల శ్రీనివాస్,సర్పంచ్‌లు కొటిలింగాచారి,చేరాలు,పులి సంతోష్,మామిండ్ల మోహన్ రెడ్డి,అందె శ్రీనివాస్, నరహరి,చక్రపాణి తదితరులు పాల్గోన్నారు.

దుగ్గొండిలో

పల్లె ప్రగతికి వచ్చిన పెద్ది

అన్నివర్గాల ప్రజలను పార్టీలకతీతంగా అన్నివిదాలా అభివృద్ధిని పర్చి అండగా ఉండేందకు రెండవ ధఫా మండలానికి రాష్ట్రసివిల్‌సప్లై ఛైర్మన్ పెద్ది.సుధర్శన్‌రెడ్డి నేడు పల్లెప్రగతి బాను పడుతున్నారని టిఆర్‌యస్ మండపార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనువాస్,సీనియర్ ముఖ్యనాయకులు పొన్నం. మొగిలి ఆదివారం ఒక ప్రకటనలో (మనం న్యూస్)కి తెలిపారు. తిమ్మంపేట, మహ్మదాపురం, మగ్రిపల్లి,ఛలపర్తి,జీడికల్,నారాయణతండా,గ్రామాల్లో పల్లె ప్రగతి బాట పడుతున్నందునా ప్రజలందరు గ్రామాల్లోనే ఉండి వారి సమస్యలను పెద్దికి విన్నవించుకోవాలని తెలిపారు.టిఆర్‌యస్ కార్యకర్తలు బారీఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

టీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

ఖానాపురం, డిసెంబరు 31, మనం న్యూస్: మండలంలోని బుదరావుపేట గ్రామ టిఆర్ఎస్ నూతన కమిటీని పార్టి ఎన్నికల పరిశీలకుడు కుంచారపు వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నట్లు తెలిపారు. గ్రామపార్టి అద్యక్షునిగా కాస ప్రవీణ్, ప్రదాన కార్యదర్శిగా సింగు సుదాకర్, కార్యదర్శిగా నారగోని రమేష్, కోశాదికారిగా ఎస్‌కె.ఇక్బాల్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అజ్జల్, భగవంతరెడ్డి, సురేష్, లక్ష్మణ్, శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దొరల పాలన

- ముఖ్యమంత్రి అందరివాడు కాదు.... కొందరి వాడే ?
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

చిగురుమామిడి, డిసెంబర్ 31 (మనం న్యూస్) : రాష్ట్రంలో దొరల పాలన సాగుతుందని సీఎం కేసీఆర్ అందరివాడు కాదని కొందరి వాడుగా వ్యవహరిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం మండలంలోని రేకొండ గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబీకులను పరామర్శించిన చాడ విలేకరులతో మాట్లాడారు. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని దేశవ్యాప్తంగా బీజేపీ పతనం ప్రారంభమైందని చాడ జోస్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం హైకోర్టు విభజనతోపాటు రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చడంతో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ఏ ఒక్క అంశం అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని చాడ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రజాపోరాటాల ద్వారా ఏర్పడడం జరిగిందని అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజాతంత్ర పార్టీలతో కేసీఆర్ పాలన ఎండగట్టేందుకు పోరాటాలు చేస్తామని, అందుకు అన్ని పార్టీలు ఏకం కావాలని చాడ పిలుపునిచ్చారు. అంతేకాకుండా నేరెళ్ల ఘటనలో ఇప్పటికీ అతీ గతీ లేదని ఈ విషయంలో సిద్దిపేట నుండి నేరెళ్ల వరకు పాదయాత్ర అఖిలపక్షాలతో కలిసి పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణలో ప్రజాసమస్యలు పెరిగిపోతున్నాయని మాటలతో మభ్యపెట్టి పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. నయీం కేసులో ఉన్న వారు ఎంతటి హోదాలో ఉన్నా విడిచిపెట్టేది లేదన్న కేసీఆర్ ఆ ఊసే మరిచిపోయారని దయ్యబట్టారు. ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాక్ అనగానే విడాకులు మంజూరి చేయడం కాదు తగిన మనోవర్తి చెల్లించేలా చట్టం తీసుకురావాలని చాడా డిమాండ్ చేశారు. భద్రాచలం జిల్లాలో జరిగిన టేకులపల్లి ఎన్‌కౌంటర్‌లో అమాయకులనే చిత్రహింసలు పెట్టి హింసించి చంపారని ఇది బూటకపు ఎన్‌కౌంటర్‌గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మండల సీపీఐ కార్యదర్శి ఎలగందుల రాజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అందె స్వామి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కొత్తూరి వెంకట్రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దుడ్డెల లక్ష్మీనారాయణ, బద్దిపడగ రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని పటేల్, రేకొండ సర్పంచ్ మామిడి అంజయ్య, శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పరకాల కొండయ్య, పరాంకుశం వెంకటేశ్వరస్వామి తదితరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

చండియాగం చివరిరోజు పూర్ణాహుతి




చండీయాగంలో పాల్గొన్న దృశ్యం


వేములవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్: సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన అయుత చండీయాగం సందర్బంగా చివరిరోజు ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమ నిర్వహించారు. ఈసందర్బంగా రాజన్న ఆలయం తరుపున ఆలయ ఈవో దూస రాజేశ్వర్ పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

నేత్ర దానాలు

కోరుట్ల, మనంన్యూస్ : పట్టణానికి చెందిన కొండూరి శ్యాసుందర్ , రుద్ర మల్లయ్యలు ఆదివారం మృతిచెందగా పట్టణ లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో వారి ఇరువరి నేత్రాలను వైద్యుల ఆధ్వర్యంలో సేకరించారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఉషాకిరణ్, ధనుంజయ్, జగన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



కొండూరి శ్యాసుందర్




రుద్ర మల్లయ్య

గుడిసైకు నిప్పంటుకొని వృద్ధుడి మృతి

కోరుట్ల, మనంన్యూస్ : కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన నూతిపెల్లి పోతలింగం (85) ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకుని ఆదివారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే...గత కొన్ని రోజుల నుండి ఆయన అనారోగ్యంకు గురై వెంకటాపూర్ గ్రామం తన కూతురు నివాసంలో ఉంటున్నాడు. శనివారం రోజులాగే నిద్రించే సమయంలో తనకుతురు కరెంటు పోవడంతో దీపం వెలిగించి పడుకున్నాడు. పోతలింగం కండ్లు సరిగ్గా కనపోవడంతో అకస్మాత్తుగా దీపం గుడిసెకు అంటుకుని మంటల చెలరేగి పూర్తిగా కాలిపోగా ఆ మంటల్లోనే వృద్దుడు మృతిచెందాడు.



కాలిపోయిన గుడిసె



మృతిచెందిన వృద్దుడు

పదోన్నతి పొందిన చిట్టిబాబుకు సన్మానం

వేములవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్: పట్టణ పోలీసుస్టేష న్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహించి ప్రమోషన్‌పై సీఐగా బదిలీ అవుతు న్న చిట్టిబాబుకు ఆదివారం పట్టణ సీఐ వెంకటస్వామి శాలువాతో సన్మా నించారు.ఎస్‌ఐలు సైదారావు, షపీ, కానిస్టెబుల్లు మనోహర్, విశాల్‌లు, రాజునాయక్ పాల్గొన్నారు.



శాలువాతో సన్మానిస్తున్న సీఐ వెంకటస్వామి

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



గొడుగు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోరుట్ల, మనంన్యూస్ : పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వైస్ డిస్టిక్ గవర్నర్ రేకుపల్లి విజయ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పట్టణ చిరువ్యాపారం చేసుకోనే వారికి గొడుగులుఅందజేశారు.ఈ కార్యక్రమలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎలిమెల్లి ఉషాకిరణ్, కార్యదర్శి జక్కుల ధణుంజయ్, కోశాధికారి భూంరెడ్డి, క్లబ్ నాయకులు మంచాల జగన్, కోల రఘునందన్, డాక్టర్ దిలిప్‌రావు, అన్నం అనిల్; చాప కిశోక్, నాగభూషనం, పోతని ప్రవీన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఈటెల నితిన్ జన్మదిన వేడుకలు



జన్మదిన కేక్ కట్ చేస్తున్న చైర్మన్లు, నాయకులు

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ : రాష్ట్ర అర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ కుమారుడు ఈటెల నితిన్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలంలోని రంగాపూర్ గ్రామంలోని విష్ణు అనాథ శరణాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ చైర్మన్ భూసారపు వెంకటేశ్వర్లు, భీమదేవరపల్లి ఎంపిపి సంగ సంపత్, టిఆర్ఎస్వీ నాయకులు రాము, అనురాగ్, ప్రవీణ్, హబీబ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు దుప్పట్ల వితరణ

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ : కావేరి సీడ్స్ మేనేజర్ కుమార్తె దామెర సుమన్‌రావు, స్వాతిరావు దంపతుల కుమార్తెస్విజ రావు పుట్టిన రోజు సందర్బంగా మండలంలోని రంగాపూర్ గ్రామంలోని విష్ణు అనాథ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పిల్లలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, మార్కెట్ కమిటి ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ చైర్మన్ భూసారపు వెంకటేశ్వర్లు, భీమదేవరపల్లి ఎంపిపి సంగ సంపత్, టిఆర్ఎస్వీ నాయకులు రాము, అనురాగ్, ప్రవీణ్, హబీబ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

వ్యవసాయ బావిలో దూకి మహిళ ఆత్మహత్య

మల్లాపూర్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండలంలోని గొర్రెపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో దూకి వేంపల్లి గ్రామానికి చెందిన నూనె శాంత (35) అనే మహిళ ఆత్మహత్యచేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ శనివారం రాత్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శాంతగత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర మనోవేదనకు గురి అయి జీవితంపైవిరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె భర్త శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ వివరించారు.

బోరుబావికి నిధులు మంజూరు

మెట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: పట్టణంలోని 4వ వార్డు పోచమ్మ వాడకు చెందిన మహిళలకు నూతన బోరుబావి నిర్మాణం కోసం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదివారంనిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన బోరుబావి నిర్మాణానికి అవసరమైన రూ1 లక్షకు సంబంధించిన ప్రొసిడింగ్‌ను వార్డు మహిళలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు నిధులుమంజూరులో కోరుట్ల నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు శ్రీదేవి, జిట్టవేని లక్ష్మి, కనకమ్మ, భాగ్య, రాధా, భవిత, ముత్తమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి పోరాటం

- జగిత్యాల నియోజక వర్గ బీసి విద్యార్థి సంఘం అధ్యక్షులు



ఆలయంలో పూజల అనంతరం మాట్లాడుతున్న లక్ష్మణ్

జగిత్యాల, డిసెంబర్ 31 మనం న్యూస్ : బీసీ విద్యార్థుల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేస్తుంటానని జగిత్యాల నియోజకవర్గ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు తోట లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఆయన పెంబట్లలోని శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటానన్నారు. విద్యార్థులు చదువులో శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈయన వెంట గాజెంగి రాజు, బింగి శ్రీనివాస్, తోట రాము, పూదరి జలపతి, బొమ్మకంటి ప్రమోద్, రంజిత్, హరీష్, మహేష్ తదితరులు ఉన్నారు.

ఎస్పీ అనంతశర్మ పర్యవేక్షణ

మల్లాపూర్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండలకేంద్రంలో స్థానిక మసీదు పరిసర ప్రాంతాలనుజిల్లా ఎస్పీ అనంతశర్మ రెండవ రోజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా సహకరించిన మత పెద్దలకు, గ్రామస్థులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. అనంతరం వారికి కావాల్సిన గ్రంథాలు, సాహిత్యం మొదలైనవి అడిగి తెలుసుకొని వాటినిఅందిస్తామన్నారు. ఈయన వెంట పోలీసు సిబ్బంది, ముస్లీం మత పెద్దలు ఎంఎ సత్తార్, మండలాధ్యక్షుడు హైదర్ తదితరులున్నారు.

ప్రారంభమైన న్యూ ఇయర్ సంబరాలు

- కిటకిటలాడిన బేకరీలు, వైన్ షాపులు





జగిత్యాల, డిసెంబర్ 31(మనం న్యూస్)ః ఆంగ్ల సంవత్సరాది న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ కోసం యువత పోటీ పడ్డారు. ఉదయం నుండే తమ ప్రణాళికలు రూపొందించుకుని అందుకు తగ్గట్టుగా సరంజామాలు సిద్దం చేసుకున్నారు. న్యూ ఇయర్ ప్రారంభ సమయంలో కేక్ కట్ చేసి స్నేహితులకు, సన్నిహితులకు న్యూ ఇయర్(విషెష్) శుభాకాంక్షలు తెలిపేందుకు సిద్దమౌతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జగిత్యాల పట్టణంలోని బేకరీలు యువతీ, యువకులతో కిటకిట లాడాయి. మిఠాయిలు, తిను బండారాల దుకాణాలు యువకులతో సందడిగా మారితే మరో పక్క వైన్ షాపులు 31 సంబరాలకు వేదికలుగా నిలిచాయి. దీంతో పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా 31 వేడుకలకు యువత సిద్దమైంది.

రాష్ట్ర బీజేపీ దళిత మోర్చా కార్యవర్గ సమావేశాలు

వేములవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్ః ఈ నెల 5, 6 తేదిల్లో బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సమావేశాలు వేములవాడ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని భీమేశ్వరగార్డెన్‌లో రెండు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, ప్రధాన కార్యదర్శి చింత సాంబమూర్తి, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సుగుణాకర్‌రావు, జాతీయ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ చిన్నారాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దం నాగరాజులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని రామకృష్ణ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

దుశ్చర్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు తాజోద్దీన్

మల్లాపూర్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని మసీదులో అక్రమంగా చొరబడిమత గ్రంథాలను తగలబెట్టిన దుండగులను పోలీసులు వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలనిటిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు తాజోద్దీన్ అన్నారు. ఈసందర్భంగా ఆదివారం స్థానికమసీదును సందర్శించి మత పెద్దలతో మాట్లాడారు. పవిత్రమైన మసీదులో చొరబడి తమ స్వార్థంకోసం దుండగులు ఇలాంటి సిగ్గుమాలిన చర్యకు పాల్పడడం వారి మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు.కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఇలాంటి సంఘటనలు పునరావృతమయ్యే అవకాశంఉందని పోలీసులు ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. ఈయన వెంట మండలాధ్యక్షుడుగొల్లపెల్లి రామాగౌడ్, సోషల్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరి రాజేందర్‌గౌడ్,మండల అధికార ప్రతినిధి మిణుగు చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు ల క్ష్మారెడ్డి, ముస్లీం మతపెద్దలు ఉన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన జిల్లా కార్యవర్గం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 31 (మనం న్యూస్)ః బీసిల సమస్యలపై సమర భేరి మ్రోగించిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను ఆదివారం జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బిసి విద్యార్థి మహా గర్జనలో బిసిల సమస్యలపై గళమెత్తారన్నారు.ఈకార్యక్రమంలో గాజుల నాగరాజు, చింతల గంగాధర్, రాష్ట్ర నాయకులు మోత్కూరి సుధీర్ కుమార్, యువజన నాయకులు బొట్ల నాగరాజు, విద్యార్థి సంఘ అధ్యక్షుడు మారవేణి శివ క్రాంతి, సంగని శివతేజ, సురేష్‌లు పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

పశువులకు టీకాలు..




పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ దన్‌రాజ్

బెజ్జూర్, డిసంబర్ 31, మనం న్యూస్ : బెజ్జూర్ మండలంలోని సల్గుపెల్లి గ్రామంలో పశువైద్యాధికారి దన్‌రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. 354 పశువులకు ఈ టీకాలు వేసినట్టు ఆయన తెలిపారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఈ టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని గ్రామాల్లో పర్యటించి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వేశ్వర్, రైతులు ఉన్నారు.

దుర్గమ్మ నామ స్మరణతో మారు మ్రోగిన ఏడుపాయల


ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం


పోతురాజుల గావుకేకల దృశ్యం


ఏడుపాయలలో జనం

పాపన్నపేట , డిసెంబర్ 31 , మనం న్యూస్ , శివ సత్తుల నృత్యాలు , పోతు రాజుల గావు కేకలు , యువకుల కేరింతలతో ప్రసిద్ద పుణ్య క్షేత్రమైన ఏడుపాయల కిటకిటలాడింది.ఉదయం నుండే భక్తులు భారిగా తరలి రావడంతో పరిసర ప్రాంతాలు సైతం భక్త సముద్రంగా మారాయి. తెలంగాణ నలు దిక్కులతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారిగా తరలి వచ్చారు. మంజీరా ఒడిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు.భక్తులు అధికంగా ఉండడంతో దుర్తమ్మ దర్శనానికి కాస్త సమయం పట్టింది.కోరిన వారికి కొంగు బంగారమై చల్లని దీవేనలు అందించే అమ్మవారికి భక్తులు ఓడిబియ్యం , తలనీలాలు , బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పాలక మండలి సిబ్బంది తగు చర్యలు చేపట్టారు.అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట పోలిసులు ఘట్టి బందోబస్తు నిర్వహించారు.

వాటర్ లీకేజి

ఏడుపాయలలోని బస్టాండు సమీపంలోని అంతర్గత రహదారిలో వాటర్ లీకేజి అయ్యి రోడ్డు పొడవున నీళ్ళు ప్రవహించాయి.దీంతో రోడ్డు బురదగా మారడంతో భక్తులు కొంత మెర ఇబ్బందులు ఎదుర్కున్నారు.

దళితులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- **డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యేగొండ స్వామి**

గజ్వేల్, డిసెంబర్ 31, మనం న్యూస్ః దళితులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టలేకపోతుందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యేగొండ స్వామి అన్నారు. కొండపాక మండలంలో దళితులపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎక్కడా అమలుజరగడం లేదని, దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాల వారిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ కక్ష్యల వల్లనే డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ అనుచరులు బర్రె శ్రీను, సంపత్‌లపై దాడి చేసినవారిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఇప్పటి వరకు దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని, దళితులు తప్పుచేస్తే చట్టపరంగా శిక్షించాలి తప్ప గ్రామాల్లో పంచాయతి నిర్వహించి అగ్రవర్ణాల వారు పెత్తనం చెలాయిస్తున్నారని, తమకు అనుకూలంగా లేకపోవడం వల్లే దళితులపై దాడులు కొనసాగిస్తున్నారని, గతంలో దళితులపై ఎన్నో దాడులు జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి జిల్లాలోనే ఆయన అనుచరగణం ఇలాంటి చర్యలకు పాల్పడితే సీఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. దళితులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేపడుతామని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి యేగొండ స్వామి అన్నారు. ఈకార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల భూపాల్, నాయకులు చందు, రాజేందర్, ప్రభాకర్, రవి పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తూప్రాన్ , డిసెంబర్ 31 , మనం న్యూస్ , మనోహర బాద్ మండలంలోని పర్కి బండ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2012 - 13 సంవత్సరంలో 10 వ తరగతి పూర్తి చేసుకున్న విధ్యార్థులు ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.ఈ కళయికలో ఉపాధ్యాయులు , విధ్యార్థులు ఒకరిని ఒకరు పలకరింపులు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు వారి స్కూల్ రోజులను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వారికి విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు.ఈ సమ్మేళనం జరుపుకుంటున్న విధ్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపా. ధ్యాయులు , విద్యార్థులు పాల్గోన్నారు.


ఉపాధ్యాయులతో పూర్వ విధ్యార్థులు

ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య


- **అత్తమామల వేధింపులు తాళలేక అంటూ సూసైడ్ నోట్**



దుబ్బాక/దుబ్బాక రూరల్, డిసెంబర్ 31, మనం న్యూస్ః అత్తమామల వేధింపులు భరించలేకి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సిరిసిల్లా జిల్లా గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్‌కు చెందిన బ్యాగరి అవంతిక (22)కు ఆకారం గ్రామానికి చెందిన స్వామితో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. భర్త స్వామి సంవత్సరం క్రితం పని నిమిత్తం దుబాయ్‌కు వెళ్ళాడు. అవంతిక ఇక్కడే ఆకారంలో అత్తమామలతో కలిసి ఉంటుంది. కానీ అవంతికకు అత్తమామలు మానసికంగా వేధిస్తున్నారని భర్త స్వామికి ఫోన్ చేసి చెప్పడంతో స్వామి తిరిగి స్వగ్రామానికి తిరిగివచ్చాడు. అయినా అత్తమామల వేధింపులు కొనసాగాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అవంతిక ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని మృతిచెందింది. ఆమె చనిపోయే ముందు సూసైడ్ నోట్ కూడా రాసింది. అందులో అత్తమామలు మానసికంగా వేధిస్తున్నారని, భర్త మంచివాడేనని రాసి ఉంది. ఆమె మృతికి అత్తమామలే కారణమని బంధువులు ఆరోపిస్తున్నారు. కాగా అవంతికకు ఒక బాబు ఉన్నాడు. మృతురాలి తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు అత్తామామలు గుంటి కళావతి ఎల్లయ్యలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుభాష్‌గౌడ్



తెలిపారు. మృతురాలి కుటుంబాన్ని ఏసిపి రామేశ్వర్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.


అవంతిక రాసిన సూసైడ్ నోట్

పదోన్నతులు బాధ్యతలు పెంచుతాయి

- **నిజాయితీగా పనిచేస్తే పోలీస్ శాఖకు గుర్తింపు**


నక్షత్రం అలంకరిస్తున్న పోలీస్ కమిషనర్

సిద్దిపేట, డిసెంబర్ 31, మనం న్యూస్ ప్రతినిధిః పోలీస్ ఉద్యోగిగా ప్రజల సమస్యలను తీర్చగలిగే అవకాశం రావడం అదృష్టంగా భావించాలని, ప్రతి ఒక్కరు నిజాయితీగా పనిచేసి డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శివకుమార్ అన్నారు. ఆదివారం సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2 టౌన్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డి. శ్రీనివాస్‌రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన భుజాలపై సబ్ ఇన్స్పెక్టర్ చిహ్నమైన మూడు నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతులు జీవన శైలిని మార్చేవిధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయని నూతన బాధ్యతలు పెంచుతాయని, పదోన్నతుల వల్ల వచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిబి, సిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ దయాకర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువజన సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



రాయపోల్, డిసెంబర్ 31, మనం న్యూస్ః రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో కుర్మ యువజన యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పేరుకుపోయిన చెత్తకుప్పలు, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. అనంతరం దుర్గమ్మ గుడి వద్ద స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు రాజు, సత్తయ్య, నర్సింలు, కుమార్, పెద్దలు మల్లయ్య, భూమయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

జననేత జన్మదిన పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెదక్ , డిసెంబర్ 31 , మనం న్యూస్ , తెలంగాణ రాష్ట్ర శాసన సబా ఉప సబాపతి పద్మా దేవేందర్ రెడ్డి జన్మదినం ఈ నెల 6న జరుపనున్న సందర్భంగా హైదరాబాద్‌లో నర్సాపూర్ శాసన సభ్యులు చిలుముల మధన్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంతి చంద్రాగౌడ్‌లు గోడపత్రికను ఆవిష్కరించారు.తెలంగాణ ఉద్యమంలో అహర్నిషలు కృషి చేసి తన యాస భాషతో మహిళలను ఆకట్టుకుని ప్రసంగాలు చేసిన జననేత పద్మా దేవేందర్ రెడ్డి జన్మదినాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు పబ్బ రమేష్ గుప్తా , కిషన్ రెడ్డిలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- రాష్ట్ర కార్యదర్శి, ఎంఈవో రాజ్ గంగారెడ్డి



నిజామాబాద్ టౌన్, డిసెంబర్ 31, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో ఆదివారం రోజున ప్రభు త్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి, మాక్లుర్ ఎంఈవో రాజ్ గంగారెడ్డి ఎంపీ కవితను కోరారు. వినతిపత్రంలో పాఠశాలకు ఉచిత విద్యుత్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల హాజరు సంఖ్య ఆధా రంగా గ్రాంట్స్‌ను విడుదల చేయాలని, మిడ్‌డే మీల్స్ కు వంట పాత్ర సరఫరా చేయాలని, క్లర్క్‌లను, కంప్యూటర్స్ అపరేటర్లను ల్యాబ్‌కు ఇంటర్నెట్ సౌక ర్యాన్ని, స్కావేంజర్స్‌కు రూ.3500 జీతం ఇవ్వాలని, ప్రధానోపాధ్యాయులను మిడ్ డే మీల్స్ బాధ్యత నుంచి మినహాయింపు చేయలని, మండలాలలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో బాధ్యతలు ఇవ్వా లని, వంట గదుల నిర్మాణం చేయాలని, 9, 10వ తర గతుల విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫాం సర ఫరా చేయాలని, ఏకికృత సర్వీస్ రూల్స్‌లో పదొన్నతలు కల్పించాలని, ఆంగ్ల మాధ్యమం తరగతుల నిర్వహణ ఉపాధ్యాయులను నియమించాలని ఆయన కోరారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

- వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్ : జిల్లా ప్రజలకు, రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజలందరు సుఖ సంతోషాలు కలగాలని, మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మంత్రి అకాంక్షిం చారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి 2017 ఒక మైలురాయి, దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్ర రైతులకు ముందస్తు పెట్టుబడిగా ఎకరాకు రూ.4 వేలు ప్రక టించింది. ఈ 2017లోనే 1932లో నిజాం హయంలో జరిపిన భూక మతాల సరిహద్దుల గుర్తింపు తర్వాత తిరిగి 86 ఏళ్లకు నేడు మళ్లి ఆ స్థాయిలో ముఖ్యమంత్రి కేసిఆర్ భూ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది 2017లోనే. ఎన్నికల హామిలో భాగంగా రైతులకు ఇచ్చిన రుణా మాఫీ పూర్తయిందని 2017లో నేనని ఆయన అన్నారు. దేవుని దయతో 2017లో కూడా నిజాం సాగర్ నిండిలక్షలాది మంది రైతుల మెమోలో చిరునవ్వు నింపి, రూ.1200 కోట్ల పంట దిగుబడులు రానున్నాయని ఆయ న అన్నారు. ఇవే కాకుండా శ్రీరాం



సాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవన పథకంకు శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. ఇవే కాకుండా ఎన్నొ విజయాలను అందించిన 2017కు ఘనంగా వీడ్కొలు పలుకుతు, మరెన్నో అద్భుత విజయాలను అందుకో వడానికి 2018కి స్వాగతం పలుకుతున్నామని మంత్రి అన్నారు. దర్శనీ కుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామనిమంత్రిపోచారం అన్నారు.